RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 ‖ సంచిక : 153 ‖ గుంటూరు ‖ బుధవారం,నవంబర్ 13, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

## కాంగ్రెస్ ఎప్పటికీ ఆ తరగతులను ఎదగనీయదు

- ఇండియాను పరిపాలించడానికి తాము పుట్టినట్టు ఆ రాజకుటుంబం అనుకుంటుంది
- దళితులు, వెనుకబడిన తరగుతులు, ఆదివాసీలు ఎదగకుండా చేసింది
- మహారాష్ట్ర అభివృద్ధికి బీజేపీ భరోసా ఇస్తుంది
- ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం



## దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యం



- దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది
- దేశం డ్రోన్ హబ్ మారడం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది
- మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారతదేశం కార్యక్రమానికి గణనీయంగా దోహదపడుతుంది
- 2029 నాటికి తాము రూ.50 వేల కోట్ల రక్షణ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశిస్తున్నాం



## సజ్జల భార్గవరెడ్డి అరెస్ట్‌కు రంగం సిద్ధం

- లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు
- నవంబరు 8న వర్రా, భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు
- భార్గవరెడ్డి విదేశాలకు పారిపోతాడన్న అనుమానం
- గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

# వైసీసీ సభ్యులకు బాధ్యత లేదు

- మనం ప్రజలకు జవాబుదారీగా పని చేద్దాం
- సభలో ప్రతిపక్షం లేదు కాదా.. మనకేముందని అనుకోవద్దు
- వాళ్లకు బాధ్యత లేదు.. కానీ మనకు ఉంది..
- అసెంబ్లీలో బూతులు మాట్లాడితే ప్రజలు స్వాగతించరు
- ఎమ్మెల్యేలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- ఎమ్మెల్యేల తీరుపై సీఎం చంద్రబాబు అసహనం
- బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలి
- మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండి.
- ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలి.



**అమరావతి,**

సభలో ప్రతిపక్షం లేదు కదా.. మనకేం ఉందని నిర్లక్ష్యంగా ఉండొద్దని కూటమి ఎమ్మెల్యేలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. వాళ్లకు బాధ్యత లేదు కానీ.. మనకు ఉందని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్‌పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దామని సూచించారు. మ్మెల్యేలకు సబ్జెక్ట్ చేర్చుకోవాలనే ఆసక్తి తగ్గిపోతుందని చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు నిరంతరం నేర్చుకోవాలని, తెలుసుకోవాలని సూచించారు. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తెలిపారు. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంతో పాటు కేంద్ర బడ్జెట్‌లోనూ నిధుల - మిగతా3లో



## జగన్‌ది సైతాన్ సైన్యం

- సోషల్ మీడియాలో నాపై ప్రచారాన్ని జగన్ ప్రోత్సహించారు
- సోషల్ మీడియా పోస్టుల అంశంపై షర్మిల స్పందన
- జగన్ వద్దు అని చెప్పి ఉంటే తప్పుడు ప్రచారం ఆగేదని వెల్లడి
- వైసీపీ సోషల్ మీడియా ఓ సైతాన్ ఆర్మీలా తయారైందని విమర్శలు
- ఇప్పటివరకు పట్టుబడింది విషనాగులేనని వ్యాఖ్యలు
- విషనాగులతో పాటు అనకొండను కూడా పట్టుకోవాలని సూచన

**విజయవాడ**

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సెటైర్లు గుప్పించారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోయినా జగన్ అదే పాట పాడుతున్నారని విమర్శించారు. జగన్‌ను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని విషయం గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై - మిగతా3లో

## 30 రోజుల్లోనే రిలయన్స్ తో ఒప్పందం కుదరడం చారిత్రాత్మకం



- ఏపీ ప్రభుత్వం, రిలయన్స్ ఎనర్జీ మధ్య కుదిరిన ఒప్పందం
- బయో ఇంధన ప్రాజెక్టులో రూ.65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ సిద్ధం
- రిలయన్స్ నిర్ణయం ఏపీ ప్రజలు, పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెంచిందన్న లోకేశ్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు రిలయన్స్ పెట్టుబడులే నిదర్శనమని వ్యాఖ్యలు

**విజయవాడ**

ఏపీ పారిశ్రామిక రంగంలో నేడు కీలక ముందడుగు పడింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో బయో ఇంధన ప్రాజెక్టుకు సంబంధించి రిలయన్స్ ప్రతినిధులు, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారుల నడుమ అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... - మిగతా3లో


## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు

- మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం
- కాంగ్రెస్ చేసిన మోసాలు చెప్పేందుకే తాను వచ్చానన్న కిషన్ రెడ్డి
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలనుకుంటున్నారని విమర్శ



# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో జనసేనాని

- టీడీపీ, బీజేపీలను ఒక కూటమిగా ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర
- పవన్ కల్యాణ్ క్రేజ్ ఏంటో జాతీయ స్థాయిలో అందరికీ అర్థమైంది.
- మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీయే తరపున ప్రచారం చేయించాలని ప్లాన్
- నవంబర్ 16, 17వ తేదీల్లో మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభలో పవన్ కల్యాణ్



**విజయవాడ**

ఏపీ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ దూసుకెళ్తున్నారు. జగన్‌ను ఓడించాలనే పట్టుదలతో టీడీపీ, బీజేపీలను ఒక కూటమిగా ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలకుండా చూడాలని లక్ష్యంతో అందర్నీ ఒక్కతాటిపైకి తెచ్చి సంచలన విజయం సాధించారు. అలాగే 100 పర్సెంట్ స్ట్రైక్ రేటుతో తన పార్టీని కూడా గెలిపించుకున్నారు. దీంతో పవన్ కల్యాణ్ క్రేజ్ ఏంటో జాతీయ స్థాయిలో అందరికీ అర్థమైంది. ఇప్పుడు అదే క్రేజ్‌ను ప్రధాని మోదీ ఉపయోగించుకోవాలని ప్లాన్ చేసింది. చేస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీయే తరపున ప్రచారం చేయించాలని నిర్ణయించింది. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ హెూరాహెూరీగా - మిగతా3లో



## దుష్ప్రచారం చేస్తే కేసులు పెడతాం..

- దురాచారాలు, వేధింపులు మహిళలపై ఎక్కువ అవుతున్నాయి
- సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై మహిళా ప్రజాప్రతినిధులు మానసికంగా కుంగిపోతున్నారు
- ఇలాంటి అంశాలపై వారిలో మానసిక స్థైర్యం కల్పించేలా సెమినార్‌లు నిర్వహిస్తాం
- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

**విజయవాడ**

మహిళలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి హెచ్చరించారు. దురాచారాలు, వేధింపులు మహిళలపై ఎక్కువ అవుతున్నాయని దగ్గుబాటి పురంధేశ్వరి ఆందోళన - మిగతా3లో

## వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

- సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో వర్రా రవీంద్రారెడ్డి అరెస్ట్
- 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి
- వైసీసీ సోషల్ మీడియా గుట్టు బయటపెట్టిన వర్రా!
- ఆ ముగ్గురే కీలకమని రిమాండ్ రిపోర్టులో వెల్లడి



# సంపాదకీయం

## ఆపరేటర్లు' తప్పు చేస్తే బాధ్యత ఎవరిది?

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో 1.25 కోట్లకు పైగా కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, ఆస్తులు, సంక్షేమ పథకాలు పొందిన లబ్ధి తదితర వివరాలను సేకరిస్తున్నది. 75 ప్రశ్నలకు ప్రజల నుంచి సమాధానాలను రాబడుతోంది. ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వీఏఓలు తదితరులు ఇందులో భాగస్వామ్యమవుతున్నారు. ప్రభుత్వం, ఈ సర్వేలో సేకరించిన డేటా మొత్తాన్ని కంప్యూటరైజ్ చేయాలని నిర్ణయించింది. దీని కోసం ఇప్పటికే మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపాలిటీ, ఇతర ఆఫీసుల్లో పనిచేసే ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. చాలా ప్రాంతాల్లో ప్రైవేటు ఆపరేటర్లను హైర్ చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. అయితే గతంలో నిర్వహించిన పలు సర్వేలు, వివరాల సేకరణ తర్వాత డేటా ఎంట్రీ సమయంలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయి. దీంతో లక్షలాది కుటుంబాలు ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలకు దూరమయ్యాయి. మరోవైపు సర్వే సమయంలో సేకరించిన వివరాలపై గోప్యత పాటించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయితే, ప్రభుత్వం ఎంత ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఈ వివరాలు దుర్వినియోగం అయ్యే ప్రమాదముందనే చర్చ జరుగుతున్నది.

అభయహస్తంలోని ఆరు గ్యారంటీల అమలు కోసం గత జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన' పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందుకై రాష్ట్రవ్యాప్తంగా 1,25 కోట్లకు పైగా దరఖాస్తులను స్వీకరించింది. ఆ అప్లికేషన్లను ఆన్లైన్ చేయడానికి జీహెచ్ఎంసీతో పాటు వివిధ జిల్లాలో ప్రైవేటు ఆపరేటర్లను హైర్ చేసుకున్నది. పలు చోట్ల ఆఫీసులు సరిపోకపోతే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో పని చేయించింది. ప్రాంతాల వారీగా ఒక్కో ఫామ్‌కు రూ. 10 నుంచి రూ. 15 వరకు చెల్లించింది. అయితే ఆధార్, రేషన్ కార్డు నంబర్లు, గ్యాస్, కరెంట్ మీటర్‌ల వివరాల నమోదులో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఎడిట్ ఆప్షన్ కూడా ఇవ్వకపోవడంతో లక్షలాది మంది ఫ్రీ కరెంట్, గ్యాస్ సబ్సిడీ స్కీమ్స్‌కు దూరమయ్యారు. తప్పుల సవరణకు ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినా.. ఇప్పటికీ లక్షలాది కుటుంబాలకు 'స్కీమ్స్' అందకుండా పోతున్నాయి.

రుణమాఫీ విషయంలోనూ అంతే లక్షలాది మంది రైతులకు ఇప్పటి వరకు రుణమాఫీ కాలేదు. ఇందుకు ఆధార్, రేషన్ కార్డు నంబర్లు, పేర్లు, కుటుంబ సభ్యుల వివరాలు, రుణాల వివరాలు తప్పుగా నమోదై ఉండడం, బ్యాంకర్లు సరైన వివరాలు పంపకపోవడమే కారణమని ప్రభుత్వం చెబుతున్నది. ఇక ధరణి కష్టాలు మామూలు కాదు ఆ సమస్యలకు ఇప్పటికీ పరిష్కారం దొరకడం లేదు. ఇలాంటి సమస్యలెన్ని డేటా ఆపరేటర్లు తప్పుగా నమోదు చేయడం వల్ల వచ్చేవి. దీనిని సరిచేయడానికి చాలా సమయం పడుతుంది. వివరాల సేకరణ సమయంలో అధికారులు, సిబ్బంది అనేక జాగ్రత్తలు తీసుకొని నమోదు చేస్తున్నా.. డేటా ఎంట్రీ సమయంలో అనేక తప్పిదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి తప్పులను నివారించాలంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తేనే సాధ్యమవుతుంది. మండల, జిల్లా స్థాయిలో నోడల్ అధికారులు డేటా ఎంట్రీని పటిష్టంగా పర్యవేక్షించాలి. వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా చూడాలి. అయితే ఫామ్ నంబర్ల వారీగా వివరాలు సేకరించిన సిబ్బంది, డేటా ఎంట్రీ చేసే ఆపరేటర్ ఎవరో నిర్దిష్టంగా రికార్డ్ మెయింటేన్ చేయాలి. తప్పులు జరిగితే అనంతరం చర్యలు ఉంటాయని వారికి స్పష్టంగా చెప్పాలి.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఆపరేటర్లతో పాటు ప్రైవేటు ఆపరేటర్లనూ హైర్ చేస్తున్నందున.. వారిపై ఇన్‌చార్జీలు పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. జరిగే తప్పులకు ఇన్‌చార్జీలనే బాధ్యులను చేయాలి. ఒక్కరి దగ్గరే వందలాది కుటుంబాల వివరాల నమోదులో తప్పులు జరిగినట్లు గుర్తిస్తే ఆ ఇన్చార్జీపై కఠిన చర్యలకూ వెనుకాడకూడదు. ఈ విషయాన్ని ఇన్‌చార్జీలకు ముందుగా స్పష్టంగా తెలియజేస్తే... తప్పులు జరిగే ఆస్కారం తక్కువగా ఉంటుంది.

# తెలంగాణ విప్లవ తేజం కాళోజీ

'ఏ భాష నీది ఏమి వేషమురా,
ఈ భాష ఈ వేషమెవరి కోసమురా,
ఆంగ్లమందున మాటలనగానే
ఇంత కుల్కెదవెందుకు రా,
తెలుగు వాడివై తెలుగు రాదనుచు,
సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా
అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావ వెందుకురా'!...

పరభాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని కాళోజీ కంటే గొప్పగా హెచ్చరించిన వారెవరూ లేరనేది వాస్తవం. అందుకే ఆయన జయంతి 'తెలంగాణ భాషా దినోత్సవం' అయింది. ఎక్కడో మరాఠాల కుటుంబంలో పుట్టి, వరంగల్‌కు వచ్చి స్థిరపడి 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష.. నా మాతృభాష తెలుగు' అని ఎలుగెత్తిన పోరాట యోధుడు. భయం అనేది ఎరుగని కలం వీరుడు కాళోజీ. ఆయన తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచాడు. ఎన్నో సార్లు నిజాం ప్రభుత్వం కాళోజీని వరంగల్లు నుంచి బహిష్కరించింది. "నా గురించి చెప్పు కోవాలంటే ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తు వచ్చిన, అన్ని ఉద్యమాల్లో ధైర్యంగా పాల్గొన్న, ఎక్కడ అక్రమం జరిగినా దాన్ని ధిక్కరిస్తూ గేయమో, కథో రాసిన. నా గేయాలలో తొంభై ఐదు శాతం ఉద్యమాలపై రాసినవే. అవన్నీ గేయ రూపంలో ఉన్న స్టేటుమెంట్లే." అలాంటి కలం వీరుడిని జ్ఞాపకం చేసుకుని నివాళులు అర్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ (సెప్టెంబరు 9, 1914 – నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణ రావు లేదా కాళోజీ లేదా కాళన్న'' గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడ బడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసినా, హక్కులడిగినా, ఉద్యమం నడిపినా, ప్రజా వాణికి ప్రతిధ్వనిగా నిలిచాయన. మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజి. ఆజన్మాంతం తెలంగాణ ప్రజల అన్యాయాల గురించే తపించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజీ. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ఉద్యమ కారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి...అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన 1914, సెప్టెంబరు 9 న (కర్ణాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడ పడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయిత గా ప్రఖ్యాతి గాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపు కడతాయి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం, గళం ఎత్తిన ఈ శతాబ్దపు మేటి కవి కాళన్న. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయ రానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణా రావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింప జేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహా సభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్య సాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించి నందుకు ఆయనకు నగర బహిష్కరణ శిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వ విద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికై, 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు మరియు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యకునిగా, 1957-61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు, కానీ ఓడి పోయాడు. కాకతీయ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. ఆయన మరణానంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అంద జేసారు. 1992లో పద్మ విభూషణ్ – భారత రెండవ అత్యున్నత పురస్కారం, 1972 లో తామ్రపత్ర పురస్కారంబీ 1968లో "జీవన గీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారంబీ బూర్గుల రామకృష్ణా రావు మెమోరియల్ మొదటి పురస్కారంబీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే 1981లో సత్కారంబీ "ప్రజాకవి" బిరుదుబీ ఆంధ్ర ప్రదేశ్ లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలుబీ రామినేని ఫౌండేషన్ అవార్డుబీ గాడిచర్ల ఫౌండేషన్ అవార్డుబీ కాకతీయ విశ్వ విద్యాలయంవరంగల్ వారు 1992 లో డాక్టరేట్‌బీ 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డుబీ 1996లో కళసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం పొందారు. ఆయన మరాఠీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషా గ్రంథాలను తెలుగులో అనువదించాడు. 1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణా గ్రంథమాల సంస్థ తన పద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి భాగం ఉంది. పాములపర్తి నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంలో, రాజకీయాల్లో మార్గదర్శనం చేశాడు. విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశాడు. అన్ని సందర్భాలలో అసలుసిసలైన తెలంగాణ వాదిగా జీవించాడు. పర భాషా జ్ఞానాన్ని సంపాదించు కోవడం అవసరమే. కానీ, ఆ సాకుతో అమ్మ లాంటి మన భాషను నిర్లక్ష్యం చేయడం ఎంత తప్పు. నేటి తరం. తెలుగు పదాలనే మర్చిపోతోంది. ఈ పరిస్థితి పోవాలి. మన తేట తెలుగు భాషకు పూర్వ వైభవం రావాలి అని పరితపించాడు. తెలంగాణ పలుకు బడితో ప్రజల మాట, వ్యథలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం. అందరికీ ఆదర్శ ప్రాయం. కాళోజీ జయంతి సెప్టెంబర్ 9 ని "తెలుగు మాండలిక భాషా దినోత్సవం" గా జరుపు కోవడం సమంజసం.

# న్యుమోనియా వ్యాధి ప్రమాదకరం, ప్రాణాంతకం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

2021లో న్యుమోనియా అంటువ్యాధితో 2.2 మిలియన్లు మరణించగా అందులో 5.02 లక్షల మంది పిల్లలు ఉన్నారు. ఐదేళ్ల లోపు వయసున్న పిల్లల అధిక మరణాలకు కారణమైన వ్యాధి న్యుమోనియా. కోవిడ్-19 కారణంతో మరో 10 మిలియన్లు కూడా అదనంగా మరణించినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. అధిక ప్రాణాలను గైకొంటున్న వ్యాధుల్లో న్సుమోనియా ప్రధానమైనదని తేలింది. వాతావరణ ప్రతికూల మార్పులు, గాలి కాలుష్యం కోరలు చాచడంతో శ్వాస వ్యవస్థ, ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్నం కావడం, న్యుమోనియా మహా విపత్తు వస్తుందనే భయం కూడా ఉందని, మిలియన్ల జనులు న్యుమోనియా సోకే ప్రమాదపు అంచున ఉన్నారని వైద్యులు అంచనా వేస్తున్నారు. న్యుమోనియా వ్యాధి ఐదేండ్ల లోపు పిల్లలకు, వృద్ధులకు వస్తుంది. టీకాలు వేయించుకోని వారు, పోషకాహారలోపాలు, ఇంట్లో వంట చెరుకు వాడే వారు, కలుషిత గాలి పీల్చే పెద్దలు, పొగ త్రాగే దురలవాటు ఉన్న వారు అధికంగా న్యుమోనియా బారిన పడే ప్రమాదం ఉంటుంది.

ప్రపంచ న్యుమోనియా దినం–2024 థీమ్::

న్యుమోనియా వ్యాధి తీవ్రత, ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం 2009 నుంచి ప్రతి ఏట 12 నవంబర్ రోజున "ప్రపంచ న్యుమోనియా దినం" పాటిస్తూ ఆ వ్యాప్తి పట్ల కనీస అవగాహన కల్పించడం జరుగుతోంది. బ్యాక్టీరియా, వైరస్ లేదా ఫంగీ సంక్రమణ కారణంగా తాపజనక శ్వాస రుగ్మత (ఇన్‌ఫ్లమేటరీ రెస్పిరేటరీ డిసార్డర్) లేదా న్యుమోనియా వ్యాధి అంటుకుంటుంది. ఈ సూక్ష్మజీవులు ఊపిరితిత్తుల్లో చేరి "ఎల్వియోలి" అనే భాగంపై ప్రభావాన్ని చూపి న్యుమోనియాకు దారి తీస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో నీరు చేరి శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుంది. బలహీన వ్యాధినిరోధకశక్తి కలిగిన పిల్లలు, వృద్ధులకు న్యుమోనియా సోకి ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. ప్రపంచ న్యుమోనియా దినం –2024 థీమ్‌గా "ప్రతి శ్వాస ముఖ్యమే : న్యుమోనియాను మార్గంలోనే ఆపేద్దాం(ఎవ్రీ బ్రీత్ కౌంట్స్ : స్టాప్ న్యుమోనియా ఇన్ ఇట్స్ ట్రాక్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

న్యుమోనియాలో రకాలు:

న్యుమోనియా నివారించదగిన అంటు వ్యాధి. వ్యాధిగ్రస్థులు తుమ్మడం, దగ్గడం, ముక్కు చీదడం లాంటి సందర్భాల్లో మరొకరికి సంక్రమిస్తుందని తెలుసుకోవాలి. పిల్లల్లో బ్యాక్టీరియా కారణ స్ట్రెప్టోకోకల్ న్యుమోనియా అతి ప్రధానమైనది. దాని తర్వాత హిమోఫిలస్ ఇన్‌ఫ్లుయెంజా రెండవ ప్రధానమైనది. న్యుమోనియాలో రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ వ్యాధి వైరస్ వర్గంలో ముఖ్యమైనది. న్యుమోనియా వ్యాధికి చికిత్స కూడా అందుబాటులో ఉన్నది. ప్రపంచ న్యుమోనియా దినం వేదికగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య శాఖ, ఎన్‌జిఓలు, ఇతర సంస్థలు కలిసి న్యుమోనియా పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగగ్రస్థులకప చికిత్సా పద్ధతులు వివరించడం మంచి ఫలితాలను ఇస్తాయి. న్యుమోనియాను తొలిదశలో గుర్తించడం, చికిత్స తీసుకోవడం, నివారణ మార్గాలను తెలుసుకోవడం లాంటి అంశాలను గుర్తుంచుకోవాలి.

న్యుమోనియా సోకడానికి కారణాలు:


ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ప్రతి ఏట 14 లక్షల పిల్లలు న్యుమోనియా సోకి చనిపోవడం, పిల్లల మరణాల్లో 18 శాతం వరకు న్యుమోనియా కారణం కావడం గమనార్హం. యూనిసెఫ్ వివరాల ప్రకారం ప్రతి 39 సెకన్లకు ఒక పిల్లవాడు న్యుమోనియాతో మరణిస్తున్నాడు. వృద్ధుల్లో న్యుమోకోకల్ న్యుమోనియా అధికంగా సోకుతుంది. న్యుమోసిస్టిక్ జిరోవెస్సీ వ్యాధి ఫంగస్ సోకడంతో వస్తుంది. గాలి కాలుష్యం, స్మోకింగ్ వల్ల 16 లక్షల వృద్ధులు మరణిస్తున్నారు. డబ్ల్యూహెచ్ఒ, యూనిసెఫ్‌లు సంయుక్తంగా న్యుమోనియా, డయేరియా వ్యాధుల కట్టడికి గ్లోబల్ ఆక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు, 65 ఏండ్లు దాటిన వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న రోగులు, పర్యావరణ కాలుష్య ప్రాంతాల్లో నివసిస్తున్న జనులు, హెచ్ఐవి/క్యాన్సర్ లాంటివి సోకిన వ్యాధిగ్రస్థులు న్యుమోనియా ప్రమాదంలో పడే అవకాశాలే ఎక్కువ.

నివారణ మార్గాలు:

టీకాలు వేయించడం, పోషకాహారం అందిచడం, గాలి కాలుష్యాన్ని తగ్గించడం వల్ల న్యుమోనియా వ్యాధి తీవ్రత తగ్గుతుంది. ఆంటీబ్యాక్టీరియల్, అంటీ వైరల్, ఆంటీ ఫంగల్ ఔషధాలతో న్యుమోనియా కట్టడి జరుగుతుంది. భౌతిక దూరాలు పాటించడం, మాస్కులు ధరించడం, పబ్లిక్ పిరజేశాల్లో ఉమ్మి వేయకుండా ఉండడం, దగ్గినపుడు లేదా తుమ్మినపుడు కండువా కప్పుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, నదుల్ని కలుషితం కాకుండా చూసుకోవడం లాంటి పలు దాగ్రత్తలు న్యుమోనియా కేసులను తగ్గిస్తాయి. పిల్లలకు, పెద్దలకు అతి ప్రమాదకరమైన అంటు వ్యాధిగా నిలిచిన న్యుమోనియా పట్ల సరైన అవగాహన పెంచుకొని అలాంటి ప్రాణాంతక రుగ్మతకు చరమగీతం పాడదాం, న్యుమోనియా కానరాని భారతాన్ని నిర్మించుకుందాం.

# బృందావన విహారి

కార్తీక శుద్ధ ఏకాదశి మొదలుకొని పౌర్ణమి వరకు పంచ పర్వాలలోని ఐదు రోజులలో తులసికి కృష్ణునితో వివాహం జరపడం సనాతర ఆచారం. హిందూ మత విధుల్లో తులసికి అత్యంత ప్రాధాన్యత ఉంది. తులసికి సంస్కృతంలో చాలా పేర్లున్నాయి. సురస (మంచి రసం కలిగినది), సులభ (సులభంగా లభించేది), విష్ణువల్లభ (విష్ణుమూర్తికి ఇష్టమైనది), అపేతరాక్షసి (రాక్షస బాధను తొలగించే సామర్థ్యం కలిగినది), పావని (పవిత్ర చేసేది), శూలఘ్నీ (శూలను లేదా నొప్పిని తగ్గించేది).. దేవతార్చనకు తులసి పత్రి ముఖ్యం. తులసి లక్ష్మీదేవి అవతారమని భారతీయుల విశ్వాసం. కాలనేమి కూతురు, జలంధరుని భార్యయైన వృంద (వృంద, బృంద, వృందావనం, బృందావనం సంబంధం) చితాభస్మం నుండి తులసి, ఉసిరి మున్నగునవి పుట్టినట్లు శివపురాణంలో ఉంది. తులసి తీర్థాన్ని మరణ సమయంలో నోటిలో పోయడం, శవ దహన సమయాన తులసి కాష్టాన్ని కొద్దిగైనా వేయడం ఆచరిస్తారు. బృందావనం ఉన్న ఇంటికి యమదూతలు కూడా రారని శాస్త్ర వచనాలు. క్షీరాబ్ధి పర్వ సమయంలో తులసి ఒక దేవతగా వ్యవహరింప బడుతున్నది. దేవ దీపావళి పేరున మహారాష్ట్రలో కార్తీక శుక్ల ద్వాదశినాడు తులసి వివాహ పర్వం జరుపుతారు. మాళవీయులు ఈ పండువ నాడు తులసి కోటను శుభ్ర పరిచి వెల్లవేసి, అలంకరించి, సాయంకాల మునిమాపు వేళ మంత్రయుక్తంగా జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాలలో తులసి పూజతో పాటు, పెద్ద ఉసిరి కొమ్మను ఉంచడం, దీపారాధన చేయడం అనవాయితీ. స్మృతి కౌస్తుభంలో ఏకాదశి మొదలు ఐదు దినాలలో ఏనాడైనా చేయవచ్చునని స్పష్టమవుతున్నది. విష్ణువు అవతారాలలో ఎనిమిదవది కృష్ణావతారం. కృష్ణునితో తులసికి ప్రధానంగా కార్తీక పూర్వార్ధ పక్ష పంచ పర్వాలలో సాయంత్రం గోధూళి వేళ కల్యాణం నిర్వహించడం సాంప్రదాయంగా ఉంది. కృష్ణునితో తులసికి అయ్యే వివాహం వివాహ రుతువును స్వాగతిస్తుంది. వివాహాలకు మాఘాది పంచకాలు తగినవి.



తులసి వివాహ పర్వం కార్తీకంలో వస్తుంది. అంటే వివాహ రుతువుకు తులసి కృష్ణుల కళ్యాణం పురోగామి అన్నమాట.

ప్రతి సంవత్సరం దీపావళికి తర్వాత) పంచ పర్వాలు గా భావించబడే కార్తీక శుక్ల ఏకాదశి నుండి పౌర్ణమి వరకు తులసీ కృష్ణుల వివాహం జరపడం ఆనవాయితీగా వస్తున్నది. తులసి మొక్కకు చెరుకు గడలతో పందిరి వేసి, ఆ పందిరికి మామిడి తోరణాలు కట్టి, తులసి మొక్కను పూలతో అందంగా అలంకరించి పూజ చేసే సంప్రదాయము భారతదేశములో ఉంది. దీపావళి ఉత్సవాలలో లాగే తులసి మొక్కచుట్టూ, ఇంటి చుట్టూ మట్టి ప్రమిదలో దీపాలు పెట్టి అలంకరిస్తారు. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఈ సందర్భంగా బాణాసంచా కూడా కాల్చుతారు. శ్రీకృష్ణ విగ్రహానికి, తులసికి చెట్టు వధువుగా, శ్రీకృష్ణ విగ్రహం వరునిగా నిర్దేశించి, మధ్య అంతర పటంగా ఒక శాలువా పట్టు కుంటారు. తులసి వేళ్ళ వద్ద ఒక చెరుకు ముక్క ఉంచి, పసుపు అద్దిన గుడ్డలు, గాజులు మొదలైన ఆభరణాలను తులసి మొక్కకు కట్టి, గణపతి, శివుడు, విష్ణు వులను, పుణ్య నదులను స్తోత్రం చేస్తూ, పురోహితుడు మంగళా ష్టకాలు చదువుతూ వేదోక్త రీతిలో తంతు నిర్వహించాక తెర ఎత్తి, వివాహం జరిపించడం, నివేదన పదార్థాలను ప్రసాదంగా పంచడం సనాతన సాంప్రదా యాచారం. ఈకార్య క్రమంలో తులసి కోటలో పెద్ద ఉసిరిక కొమ్మను ఒకదానిని ఉంచడం ప్రత్యేకం. తులసితో కలిపి ఉసిరిక కొమ్మను పూజించడం, కాయలలో పూజా సమయాన దీపారాధన చేయడం ఆచారం...

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సరైన తేమ శాతంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుకు పంపాలి

హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ నవంబర్ 11(వుదయం ప్రతినిధి): సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాలియా పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని.....? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? జిల్లా కలెక్టర్ అడిగారు. ఈ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా పండుతుందని, డిసెంబర్ 15 నాటికీ కోతలు పూర్తవుతాయని, ప్రైవేటు మిల్లులకు కూడా రైతులు ధాన్యాన్ని తీసుకువెళ్తారని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రైతులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. మహేంద్ర రకం దాన్యం త్వరగా తేమ శాతం తగ్గడం లేదని, ధాన్యం ఉత్పత్తి తక్కువగా వస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేసారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న బి పి టి, మహేంద్ర ,ఇతర అన్ని రకాల ధాన్యాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు .అంతేకాక తేమ శాతాన్ని సైతం పరిశీలించారు. కాగా మార్కెట్ కు వచ్చిన ఎక్కువ శాతం దాన్యం పూర్తి నాణ్యత ప్రమాణాలు లేకుండా రావడం గమనించి, చేత్తా, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఒకవేళ సరైన తేమ శాతంతో ధాన్యం కేంద్రాలకు వస్తే వెంటనే కొనుగోలు చేయాలని, అనవసరంగా జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎంతమంది హమాలీలు ఉన్నారని.....? ఎన్ని లారీలు ఉన్నాయని..... ?అడిగి తెలుసుకోగా ,30 మంది హమాలీలు ఉన్నారని, అవసరం బట్టి లారీలను ఏర్పాటు చేస్తున్నామని కాంట్రాక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.వచ్చేవారం ఎక్కువగా ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కువ లారీలనుఏర్పాటు చేయాలని, అలాగే 60 మంది హమాలీలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హాలియా మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వ ను తనిఖీ చేశారు. ఆరవ వార్డు లో 95 గృహాలకు గాను, ఇప్పటివరకు 34 గృహాల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఎన్యుమరేటర్ కృష్ణవేణి జిల్లా కలెక్టర్ కు తెలుపగా , సర్వే తీరును పరిశీలించిన అనంతరం ఆమె సంతృప్తి వ్యక్తం చేసి సర్వే బాగా చేస్తున్నారని అభినందించారు. అనంతరం ఆమె ఊట్కూరు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమను పరిశీలించారు. కొనుగోలు చేసి మిల్లులకు పంపించేందుకు బ్యాగులలో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని చెప్పారు. వాతావరణం వర్షం వచ్చే అవకాశం ఉన్నందున సరైన తేమతో వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎం. దుర్గారెడ్డి ,ఎంపీడీవో సుజాత, తహసిల్దార్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరి పల్లి, మండలంలోని వంగపల్లి గ్రామంలో , ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తోన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గంగాధర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు సర్వే చేసే విధానాన్ని, అడిగే ప్రశ్నల తీరును, సర్వే ఫార్మ్ లో కుటుంబాల వివరాల నమోదును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబాల వివరాలను నమోదు చేయాలన్నారు. అదే విధంగా సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మీర్జాంపేటకు చెందిన మంజుల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ సాయం



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 12, (వుదయం) ప్రతినిధిబీ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జాంపేట గ్రామానికి చెందిన కేకర్ల మంజుల కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చులు ఎక్కువగా రావడంతో, కుటుంబం ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో, ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని మాజి ఎంపీటీసీ పోశాల సదానందం నిర్ణయించారు.సదానందం ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే వారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుండి 24,000 రూపాయల సాయం మంజూరు అయ్యింది. ఈ చెక్కును ఎమ్మెల్యే కార్యాలయంలో మంజుల భర్త రాజమల్లుకు స్వయంగా అందజేశారు.చెక్కు అందుకున్న తర్వాత, మంజుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు, సదానందం గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. సదానందం మాట్లాడుతూ, ఈ సాయం మంజుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సూచన మేరకు ప్రభుత్వం నుండి సాయం అందడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# సమగ్ర సర్వేలో భాగంగా ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలి

సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

- ఏ ఒక్క ఇంటిని వదలకుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి నవంబర్ 12(వుదయం ప్రతినిధి):సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండల పరిధిలోని తాడిపర్తి, చెన్నూర్ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో భాగంగా ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలన్నారు. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏ ఒక్క ఇంటిని వదలకుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఎన్ని ఇళ్ళు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజు సాయంత్రం లోపు స్ప్రెడ్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. సర్వే చేసేటప్పుడు వివరాల నమోదులో అనుమానాలు ఉంటే సాఫ్ట్వేర్ సాయం తీసుకోవాలని సూచించారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని



అందించడంలో సహకరించాలన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

గోపాల్ పేట మండల పరిధిలోని చెన్నూరులో, వనపర్తి మండల పరిధిలోని చీమనగుంటపల్లిలో పీఏసీఎస్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలన్నారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు.అనంతరం చిట్యాల శివారులో ఉన్న గోదాం లను సందర్శించిన కలెక్టర్ ధాన్యం నిలువ చేయడానికి ఎంత మేర ఖాళీ స్థలం ఉందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, గోపాల్ పేట తహసీల్దార్ తిలక్ రెడ్డి, గోపాల్ పేట ఎంపీడీవో, పీపీసీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్



నిజాంసాగర్, అక్టోబర్ 12 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలం బంజేపల్లి గ్రామానికి చెందిన సుంకరి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ బేగరి రాజు ఇటీవల జరిగిన వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో తీవ్ర గాయాల పాలయ్యారు. వీరిని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మంగళవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. అంతేకాకుండా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్యుల సలహాలు సూచనలు పాటించడమే కాకుండా వైద్యులు సూచించిన మందులు వాడుకొని త్వరగా ఆరోగ్యవంతులుగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిస్ పటేల్, గాండ్ల రమేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రమాదం జరగకముందే రోడ్డు బాగు చేయండి

మంథని, ,నవంబర్12(వుదయం ప్రతినిధి): రామడుగు మండలంలోని వెలిచాల బైపాస్ రోడ్డును బాగుచేయాలని ఆర్ అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి. రోడ్ మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినందున లోడ్ తో వెళుతున్న లారీల డ్రైవర్లు భయభ్రాంతులకు గురి కావడం ప్రత్యంక్షంగా చూసినందున, ప్రమాదాలు జరగక ముందే అధికారులు రోడ్డును బాగు చేయాలని మంగళవారం విజ్ఞప్తి చేశారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ నవంబర్ 11(వుదయం ప్రతినిధి): సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు చూయించేందుకు ప్రజలు ఆధార్, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం వంటివి సిద్ధంగా ఉంచుకునేలా గ్రామాలలో టామ్, టామ్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం లోని పలు గ్రామాలలో సర్వే ను తనిఖీ చేశారు. ముందుగా నిడమనూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వీధిలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి ఎన్యూమరేటర్ చంద్రకళతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు సర్వే చేశారని......? ఇంకా ఎన్నీ ఉన్నాయని......? ఆ బ్లాక్లో మొత్తం ఎన్ని ఇండ్లు ఉన్నాయని........? వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ప్రజలు ఇండ్లలో లేనట్లయితే వారు ఎక్కడ నివాసం ఉంటే అక్కడ రాష్ట్రంలో ఎక్కడైనా నమోదు చేయించుకోవచ్చని, అయితే సర్వే నుండి ఏ ఒక్కరు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మండలంలో సర్వే నెమ్మదిగా నడుస్తున్నదని, అందువల్ల వేగవంతం చేయాలని తహసిల్దార్ కృష్ణ చారి, ఎంపిడిఓ వెంకటేశం, స్పెషలాఫీసర్ కృష్ణవేణి లను ఆదేశించారు. సూపర్వైజర్లు వారి పరిధిలోని గ్రామాల వారిగా, అలాగే ఇండ్లవారిగా జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

అనంతరం వల్లభాపురం గ్రామంలో సర్వే తనిఖీ సందర్భంగా ఇప్పటివరకు అక్కడ తక్కువ ఇండ్లు సర్వే చేయడంపై పంచాయతీ కార్యదర్శి మోహన్ ను సర్వేను వేగవంతం చేయాలని, అలాగే ఆధార్, రేషన్ కార్డ్, ధరణి పాస్ బుక్ వంటివి ప్రజలు సిద్ధంగా ఉంచుకునేలా గ్రామంలో టామ్, టామ్ వేయించాలని, ఈ విషయాలు ముందే ప్రజలకు తెలియజేస్తే ఎన్యుమరేటర్ వెళ్లే సమయానికి వీటన్నిటినీ సిద్ధంగా ఉంచుకుంటారని ఆదేశించారు.ప్రతి ఎన్యుమరేటర్ ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు. ఆ తర్వాత ఇదే మండలం తుమ్మడం గ్రామంలో సర్వే ను తనిఖీ చేయగా, సూపర్వైజర్ శ్రీనివాస్ పని తీరు సరిగా లేకపోవడం, సర్వే పూర్తి నెమ్మదిగా నడుస్తుండడం, మూడు రోజుల్లో 30 ఇండ్లు చేయలేకపోవడం, వంటి కారణాలతో వెంటనే సూపర్వైజర్ ను మార్చాలని, అతని రెమ్యునరేషన్ ఆపివేయాలని స్పెషలాఫీసర్, తహసిల్దార్ ను ఆదేశించారు. అనంతరం రాజన్న గూడెం గ్రామంలో సర్వేను పరిశీలించారు. అక్కడి ఎన్యుమరేటర్ గంగరాజు కుటుంబ యజమానుల నుండి సమాచార సేకరణలో ఇబ్బంది పడుతున్నారని గమనించి మరోసారి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించాలని తహసిల్దార్, ఎంపీడీవోలను ఆదేశించారు.

# మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి) మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో షి టీం, పోస్టర్లను ఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త గా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విధ్యార్థినిలను వేధింపులకు గురిచేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని, ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, మహిళలు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబరు 87126 58162 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, షీటీం ఎస్ఐ ఫజల్ ఖాన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, శిరీష కానిస్టేబుల్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# నర్సాపూర్ రాయరావు చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే



నర్సాపూర్ అక్టోబర్ 12 (వుదయం ప్రతినిధి )మెదక్ జిల్లా నర్సాపూర్ పురపాలక సంఘం నర్సాపూర్ పట్టణంలోని రాయారావు చెరువులో జిల్లా మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మత్స్యకార ఏడి మల్లేష్, ఎంపీడీవో మధులత వైస్ చైర్మన్ నయీముద్దీన్ , మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి నర్సింగరావు సూరారం నరసింహులు సత్యం గౌడ్ శివకుమార్ జ్ఞానేశ్వర్ షేక్ హుస్సేన్ జాన్ రాకేష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## కోదాడ పి ఎ సి యస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కి పితృవియోగం



కోదాడ రూరల్ నవంబర్ 12(వుదయం) కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి తండ్రి వెంకటరెడ్డి మంగళవారం మరణించారు. పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి వెంకటరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు .వారి వెంట పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి రాజారావు, మహమ్మద్ యాకుబ్ ఉన్నారు.

## మత్స్యకారులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు





నిజాంసాగర్, అక్టోబర్ 12 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలోని మత్స్యకారులకు ఉపాధి కల్పించే విధంగా ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని తుంకిపల్లి ఊర చెరువులో స్థానిక మత్స్యకారులు కాంగ్రెస్ నాయకుల తో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ చేప పిల్లల ద్వారా మత్స్యకారులు ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణం గౌడ్, ఖలీల్, కృష్ణ, అంజయ్య, గణేష్ నాయక్, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అయ్యప్ప మహా పడి పూజకు రూ. 26000 విరాళం



కోదాడ రూరల్ నవంబర్ 12(వుదయం) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామం లో నేడు అయ్యప్ప దీక్షా స్వాములు మహా పడి పూజ అగ్నిగుండం ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా అన్న ప్రసాద వితరణకు 26 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తొండపు సతీష్ కుమార్, పి ఎ సి యస్ చైర్మన్ నంబూరి సూర్యం, ముత్తవరపు గిరి, బాలేబోయిన రాజు, అనబత్తుల సూరి, కాసాని రామరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర చెల్లింపులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ....

ఖమ్మం,నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి మార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని, దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని, ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని, లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు.

# ప్రతి మంగళవారం ఒక గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి అభిషేకం చందన కార్యక్రమం

**. చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆంజనేయ స్వామి భక్తులు. ఇప్పటివరకు మండలంలోని 12 ఆంజనేయ స్వామి విగ్రహాల కు ఒక జంగు బాయి అమ్మవారికి అభిషేకం చందన కార్యక్రమం చేపట్టినా భక్తులు**





కాసిపేట నవంబర్ 12 (వుదయం విలేకరి)మనం ఎన్నో పుణ్యక్షేత్రాలు తిరిగి వస్తున్నాము అలాగే మన మండలంలో మన గ్రామాలలో చాల దేవాలయాలు ఉన్నాయి, ప్రతి దేవాలయాన్ని ఒక్క పుణ్యక్షేత్రం గా భావించి, ప్రతి మంగళవారం ఒక గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో అభిషేకం, చందన, కార్యక్రమం చేయాలన్న ఆలోచనతో ఆంజనేయ స్వామి భక్తులు అభిషేకం చందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ నాలుగు నెలల వ్యవధిలో కాసిపేట మండలంలోని గిరిజన గ్రామాలలో గ్రామ పటేల్ ఆధ్వర్యంలో 12 శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో గల హనుమంతుడి విగ్రహాల కు సోనాపూర్ లోని జంగు బాయి అమ్మవారికి అభిషేకం చందన కార్యక్రమం నిర్వహించారు దీనిలో భాగంగా మంగళవారానికి పురస్కరించుకొని సోనాపూర్ (కాలనీ గూడెం) గ్రామ ఆంజనేయ క్షేత్రం లో ఆంజనేయ స్వామికి సామూహిక పాలాభిషేకం సామూహిక జలాభిషేకం చందన లేపనం పంచామృత అభిషేకం, తమలపాకుల పూజ విశేషమైన పూజా కార్యక్రమాలు, చేపట్టి విగ్రహ అలంకరణ చేసి క్షేత్రానికి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేశారు స్వామి వారి కృపకటాక్షాలు గ్రామస్తులందరి పై ,భక్తులందరి పైన ఉండాలని స్వామి వారిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు హనుమంతుడిని ఆరాధించేందుకు మంగళవారం, శనివారాల ను ప్రత్యేక రోజులుగా పరిగణిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, ఈ పవిత్రమైన రోజున ఉపవాస దీక్షను ఆచరించడం తో పాటు తియ్యని వస్తువులను సమర్పించడం వల్ల ఆంజనేయుని ఆశీస్సులు లభిస్తాయని చాలా మంది భక్తులు నమ్ముతారు. ఈ కార్యక్రమాన్ని మంచి నీళ్ల గణేష్ కుమార్ కొమురం లాల్ తొగరి గజానంద్ పణగంటి కృష్ణ మోహన్ వెడ్మా బాపు రావ్ రోడ్డ లక్ష్మి వెల్మ రాజేశ్వర్ రెడ్డి కోడప భీమ్ రావ్ పెంచాల రాజ్ కుమార్ తోట మనోజ్ ఏలం రాజ్ కుమార్ కొమురవెల్లి సత్యనారాయణ. గుండా శ్రీనివాస్ పెంద్రం మురళి మహా రాజ్ రామిల్ల దిలీప్ మెరుగు నాగ రాజు కనక రాము కుర్సెంగా అచ్యుత్ రావ్ కర్సెంగా జంబరావ్ యంబడి కిషన్ లు ముందుండి కొనసాగించగా ఇప్పటివరకు పెద్దాపూర్ పావులా గూడెం పెద్దాపూర్ కోలంగూడ తుడుంగూడ ఇప్పలగూడ గట్రాపల్లి గోండుగూడ సాలెగూడ సొన్నాపూర్ (తాటి గూడెం) 10 నెల 31 వ తేదీ గురువారం రోజు జంగు బాయి అమ్మ వారి ఆలయం లో సోనాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో సోనాపూర్ కాలనీ గూడెం ఆలయంలో అభిషేకం చందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆంజనేయ స్వామి భక్తులు పలువురు పాల్గొన్నారు

## ప్రకృతి వనాలపై శ్రద్దేది.?

- అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన పకృతి వనాలు
- మందుబాబులకు నిలయంగా మారిన ప్రకృతి వనాలు
- నీళ్లు లేక ఎండిపోతున్న పచ్చని చెట్లు



అనంతగిరి (వుదయం నవంబర్ 12)పట్టణాలకు దీటుగా పల్లెల్లో పార్కులు ఉండాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. పల్లెల్లో సైతం పార్కులను ఏర్పాటు చేయడంతో ప్రధాన రోడ్ల వెంట ఉన్న పల్లె ప్రకృతి వనాల్లో ప్రజలు పాదచారులు ప్రయాణికులు సేదదిరడానికి అనుకూలంగా ఉంటుంది. కానీ పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చి మొక్కలు గడ్డి ఏపుగా పెరగడం వల్ల కనీసం కూర్చోవడానికి అనువుగా లేకుండాపోతోంది. అనంతగిరి మండలంలో 19 గ్రామ పంచాయతీలు%శీ%డగా నగం పంచాయతీల్లో మాత్రమే పల్లె ప్రకృతి వనాలు వినియోగంలో ఉన్నాయి. ఖానాపురం గ్రామంలో ప్రకృతి వనం గడ్డి మొక్కలు ఏపుగా పెరిగి వినియోగంలో లేదు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలకు రూ. లక్ష నుంచి రూ. పది లక్షల వరకు ఖర్చు పెట్టారు. అవి నేడు నిరుపయోగంగా మారాయి. ప్రజాధనం దురునియోగమై%శీ%దీ కొన్నిచోట్ల మందుబాబులకు అడ్డగా మారాయి. అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు గడ్డిని తొలగించి ఉపయోగంలోకి తీసుకొని రావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

పరిశుభ్రం చేయిస్తాం ఎంపీడీవో

అన్ని గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను అందుబాటులోకి తీసుకొని రావడానికి కృషి చేస్తున్నాం ఎక్కడైనా ఎక్కువగా ముళ్ళకంప చెట్లు గడ్డి పిచ్చి మొక్కలు పెరిగితే గుర్తించి వెంటనే పరిశుభ్రం చేయిస్తాం

## జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డును నిర్మించాలి: రామగల్ల సురేష్ డిమాండ్



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 12, (వుదయం) ప్రతినిధి కేంద్రంలో బైపాస్ రోడ్డు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్ డిమాండ్ చేశారు. నిన్న రాత్రి రంగంపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డైలీ కార్మికులు అమృత, పద్మ మరణించడం, ఇద్దరికి తీవ్ర గాయాలు కావడం చోటు చేసుకుందని తెలిపారు. గత 3 ఏళ్లలో 70 రోడ్డు ప్రమాదాలు జరిగి, సుమారు 40 మంది మృతి చెందినట్లు ఆయన వివరించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం అత్యవసరమని, ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలుగుతోందని, ప్రభుత్వ నిర్లక్ష్యంతో మరణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం బాధ్యత వహించి మరణించిన కుటుంబాలకు నష్టపరిహారం అందించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోకి వాహనాల ప్రవేశం వల్ల పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ముఖ్యంగా అధిక లోడుతో వాహనాలు అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఎలక్షన్ గురించి నాయకులకు దిశా నిర్దేశం



కుకునూర్ పల్లి ,నవంబర్12(వుదయం ప్రతినిధి): ఈ రోజు మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ కుకునూర్పల్లి శాఖ సంస్థగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో భాగంగాఈ రోజు మండల కేంద్రం లో మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి గారు మరియు జిల్లాఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు గారు పాల్గొని బీజేపీ పార్టీ బూత్ స్థాయి లో జరిగిన పార్టీ సభ్యత్వం కార్యక్రమం గురించి క్రియాశీలన సభ్యత్వాల గురించి వివరాలు తీసుకున్నారు మరియు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ల గురించి మండల గ్రామ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేసి సిద్ధంగా ఉండాలని మరియు మండలం లో అత్యధిక స్థానాలు కైవాసం చేసుకోనేలా ప్రణాళిక ఉండాలి అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గౌరారం కృష్ణ గారు మరియు మండల మహిళా మోర్చా అధ్యక్షులు తుడుం నాగ జ్యోతి గారు,మండల నాయకులు సదానంద్ గౌడ్,కుర్రెల్లి నాగేంద్ర,నాగరాజు, నంద కిషోర్ శర్మ గారు,హరి,ఈగ శ్రీను, రమేష్,నవీన్, చందు, అఖిల్, మరియు మండల నాయకులు బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## మంథని గురుకుల పాఠశాలలో ఉచిత దంత వైద్య శిభిరం

**రోహిణి ఫౌండేషన్ సౌజన్యంతో వైద్య పరీక్షలు**



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 12, (వుదయం) ప్రతినిధి :దంత సంరక్షణ పై అవగాహన ప్రోగ్రాం మేనేజర్ సంగీతమంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో ఐ టి, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిఎంఎచ్ఓ ప్రమోద్ కుమార్ సూచనల మేరకు, ప్రాజెక్ట్ ఐరన్ హెల్త్ చిల్డ్రన్ డెంటల్ మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్ ఎన్ టి పి సి సహకారంతో హైదరాబాద్ రోహిణి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంపత్ రెడ్డి సౌజన్యంతో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం మేనేజర్ సంగీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్త పరీక్షలు దంత పరీక్షలు నిర్వహించారు రక్తంలో హిమగ్లోబిన్ శాతాన్ని పరీక్షించి రక్తం తక్కువగా ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే దంత సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. కొంత మంది విద్యార్థులకు కొల్గేట్ పెస్ట్ అందించారు. అలాగే ఇటీవల బదిలీ పై, నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు, గేమ్స్ లో స్టేట్ లెవెల్ సెలక్ట్ అయిన విద్యార్థులకు, సెలక్ట్ అయిన విద్యార్థులను నేను అనగా దార మధు ను కొన్ని పత్రిక లో రాయించాను అవి చూసి నంబర్ తెలుసుకోని ఫోన్ చేసి నిస్వార్థంగా వచ్చి హెల్త్ క్యాంప్, స్టేట్ గేమ్స్ పిల్లలను న్యూస్ కవర్ చేసిన మీడియా మిత్రులకు వాతావరణంను దృష్టిలో పెట్టుకోని నేబులెజర్ అందించిన పేరెంట్స్ కమిటి ప్రధానకార్యదర్శి లను శాలువాలతో ఘనంగా సన్మానించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ శ్రీనాథ్, పి డి రమేశ్, పేరెంట్స్ కమిటి చైర్మన్, టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి దార మధు, పేరెంట్స్ కమిటి ప్రధానకార్యదర్శి ఐలి ప్రణీత్, ఉపాధ్యక్షులు కన్నూరి సదయ్య, మెట్టు సమ్మయ్య, కార్యదర్శిలు నల్లి సతీష్, కల్వల రమేశ్, కార్యనిర్వహణ కార్యదర్శిలు బొట్ల లక్ష్మణ్, కన్నూరి వెంకట్ స్వామి, కార్యవర్గ సభ్యులు అరెపల్లి లావణ్య, కుమ్మరి అంజయ్య, దొంతవల్ల సమ్మయ్య, బోధన, బోధనేతర, సిబ్బంది, హెల్త్ క్యాంప్ టీం లీడర్ డాక్టర్ వంశీకృష్ణ, వాలింటర్లు డాక్టర్స్ చందన, అచ్యుత్, షాబ్నం, జూనియర్ డాక్టర్స్ రమ్య, సుష్మంజలి, శివ చందన, లిఖిత, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ విద్యార్థి అమరుకు జోహార్లు



లక్షట్ పేట నవంబర్ 12:( వుదయం ప్రతినిధి):పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది. పి డి ఎస్ యు విద్యార్థి సంఘంలో అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం మాట్లాడుతూ.....జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ శ్రీపాద శ్రీహరి కోలాశంకర్ చేరాలు రంగవల్లి లాంటి తదితర విప్లవ విద్యార్థి నేతలు ఈ దేశంలో జరుగుతున్న దోపిడీ పీడన అసమానతలకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా విద్యార్థి వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి తమ ప్రాణాలను తునప్రాయంగా ఈ సమాజం కొరకు అర్పించారు ఉస్మానియా యూనివర్సిటీలో పురుడుబోసుకున్న పిడిఎస్యు విద్యార్థి సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలో పి.డి.ఎస్.యు నిర్మాణాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల హక్కుల కొరకు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం నిర్వహించింది ఈ క్రమంలో హిందూ మతోన్మాద మూకలు జార్జి రెడ్డిని అత్యంత కిరాతకంగా హత్య చేశారు జార్జి రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఉద్యమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో పర్యటించి విద్యార్థులను కూడగట్టి పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తున్న క్రమంలో 1975 నవంబర్ 05 నా వెంగళరావు ప్రభుత్వం విజయవాడ రైల్వే స్టేషన్ లో అరెస్టు చేసి ఖమ్మం జిల్లా చీకటి గండ్ల అడవుల్లో చిత్రహింసలకు గురిచేసి బూటకపు ఎన్కౌంటర్ చేయడం జరిగింది. శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి లాంటి విద్యార్థులు నాయకులను ప్రభుత్వాలు పొట్టను పెట్టుకున్నాయి వారు చూపిన బాటలో వారి ఆశ సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం ప్రగతిశీల ఉద్యమాలను నిర్మించాలని ఆ వైపుగా విద్యార్థులు ఉద్యమాలు నిర్వహించినప్పుడు మాత్రమే వారి లక్ష్య సాధన కోసం కృషి చేసినప్పుడు మాత్రమే వారికి మనం నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమైతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు, సంతోష్, రాజ్ కుమార్, రవీందర్, ఇబ్రహీం, శ్రీకాంత్, అంజన్న,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఆధ్వర్యంలో పాఠశాలల,, అంగన్వాడీల హాస్టల్ లో తనిఖీలు



వెల్దండ నవంబర్ 12 (వుద యం ప్రతినిధి ) మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల,, అంగన్వాడి కేంద్రం, రేషన్ దుకాణం,, బీసీ వసతి గృహం లలో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి , కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, జ్యోతి లు తనిఖీ చేశారు ఈ సందర్భంగా బీసీ హాస్టల్లో గదులను, టాయిలెట్స్ ను,, విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించారు అనంతరం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ మా సమ్మను చిన్నారులకు అందజేసే పౌష్టికాహారం సరఫరా అవకతకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పూర్తిస్థాయిలో పంపిణీ చేసిన చేయాలని ఆదేశించారు రికార్డులను తనిఖీ చేశారు అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు తో కలిసి కూర్చుని అడిగి తెలుసుకున్నారు తదుపరి రేషన్ దుకాణం డీలర్ దేవేందర్ ను ప్రతినిత్యం స్టాక్ బోర్డు పై వివరాలు రాయాలని ఆదేశించారు ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి విద్యార్థులకు అందించే ఆహారం పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు జిల్లాస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు మండల గ్రామస్థాయిలో పర్యటించి తనిఖీలు చేయాలని సూచించారు అంతకుముందు ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్తీక్ కుమార్,, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి,, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



గద్వాల నవంబర్ 12(వుదయం ప్రతినిధి)వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ స్వయంగా తేమ శాతాన్ని డిజిటల్ తేమ మీటర్ ద్వారా టెస్ట్ చేశారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ. 2820/- తొ పాటు రూ. 500 బోనస్ ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్‌ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ డిఆర్డివో నర్సింహులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు పట్టివేత : ఎమ్మార్వో



మెదక్, ( 2024 నవంబర్ 12 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలో అక్రమ మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు పట్టుకున్నామని ఎమ్మార్వో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... సోమవారం రాత్రి నమ్మదగిన సమాచారం మేరకు అక్రమ మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని స్థానిక ఎస్సై కు అప్పగించడం జరిగిందని ఆమె తెలిపారు. ఎవరైనా కూడా అక్రమ మట్టి, ఇసుక రవాణా చేసే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలో ఎవరికైనా భవన నిర్మాణం, తదితర అవసరాల కోసం మట్టి రవాణా కు సంబంధిత శాఖల అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనుమతులు తీసుకోకుండా అక్రమ మట్టి రవాణా చేస్తే శాఖా పరంగా మొదటిసారి ట్రాక్టర్ కు 5000 రూపాయల జరిమానా, మొదటిసారి టిప్పర్ కు 25,000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎంతటి వారైనా చట్ట విరుద్ధ పనులు చేపడితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఐకెపి వరి కొనుగోలు సెంటర్ల కేంద్రాలు ప్రారంభం

- ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది
- రైతు రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది
- ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్యశీల రెడ్డి





వనపర్తి ,నవంబర్12(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతులు పండించిన వరి కొనుగోలు కేంద్రాలను వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మెఘరెడ్డి ఆదేశాలమేరకు గోపాల్ పేట్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ కోదండరామస్వామి దేవాలయం దగ్గర ఐకెపి సెంటర్లను ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్యశీల రెడ్డి ప్రారంభించారు.
దళారులకు దాన్యం అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి అన్నారు. మంగళవారం గోపాల్ పేట మండల కేంద్రం లో శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి దేవాలయం దగ్గర ఐకేపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసామని,పాసు బుక్కు,ఆధార్ కార్డు తప్పొప్పులు ఉన్నాయి.సరిచేసి అవి కూడా రుణమాఫీ బ్యాంకు అధికారులు త్వరలోనే పూర్తి చేస్తారని తెలిపారు.రైతులను ఆదుకోవాలని దృష్టిలో ఉంచుకొని మొదట్లోనే రైతు రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని సంకల్పంతో ఉన్నారని తెలిపారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలో రైతులను పట్టించుకున్న దాఖలు లేవన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ మాట ఇచ్చిన ప్రకారం ఒక్కొక్కటి అన్ని నెరవేరుస్తున్నామన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక కృషి చేస్తుందని తెలిపారు.రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందిస్తాం, రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, టౌన్ అధ్యక్షుడు శివన్న, నాగశేషు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. బాలపీర్,కేతేపల్లి వెంకటయ్య, గోపాల్ పేట్ సింగల్విండో చైర్మన్ రఘు యాదవ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునిగళ్ళ ప్రవీణ్ కుమార్,ఐకేపీ సిబ్బంది నిర్మల,ఏపీఎం చంద్రకళ,జిల్లా డీపీఎం అధికారి పాషా, ఎఇఓ నాగరాజు,మహిళా సంఘాలు,కొంకల శ్రీశైలం,తెలుగు బాలయ్య,కొంకల వెంకటేష్,కర్రోళ శ్రీరాములు,ఎర్ర నాగుల రాములు,శివలు కాంగ్రెస్ నాయకులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కంఠ భూముల ఆక్రమణ పై తహసీల్దార్ మౌనం..

**1/70 చట్టం అమలు లో పూర్తి వైఫల్యం చెందిన తహసీల్దార్..**
**సర్వే నెంబర్ 68 లోని గ్రామ కంఠ భూమిని స్వాధీనం చేసుకోక పోతే ఉద్యమిస్తాం..**
**భారసా ప్రభుత్వం అడుగు జాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం.**
**గిరిజన చట్టాల అమల్లో నిర్లక్ష్యం**
**తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్దబోయిన సర్వేష్..**






వెంకటాపురం నవంబర్ 12 (వుదయం ప్రతినిది) వెంకటాపురం మండలంలో ప్రభుత్వ భూములు తహసీల్దార్ మౌనం తో అన్యాక్రాంతం అవుతున్నాయని తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్దబోయిన సర్వేష్ అన్నారు. సర్వేనెంబర్ 68 ప్రభుత్వ భూమిలో, వాల్టా చట్టానికి విరుద్ధంగా భూమి ఆక్రమణ చేసి బోర్వెల్ వేయించిన తహసిల్దార్ మరియు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో తహసిల్దారు పై అనేక ఆరోపణలు వస్తున్నాయని ఆయన అన్నారు. 68 సర్వే నెంబర్ భూమిపై వెంకటాపురం మండల తహసీల్దార్ కి తుడుందెబ్బ నాయకులు వినతి పత్రం అందజేశారు. వెంకటాపురం మండలంలో గ్రామ కంఠ భూములు గిరిజనేతరులు అక్రమణ చేస్తుంటే తహసీల్దార్ మౌనంగా ఉంటూ,పరోక్షంగా అక్రమార్కులకు సహకరిస్తున్నారని విమర్శించారు. ,ఆ అధికారి పై జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గతంలో గౌతమ్ ఐ ఏ ఎస్ గుర్తించిన ప్రభుత్వ భూములు గిరిజనేతరులు ఆక్రమన చేస్తున్నా ..గిరిజనేతరుల పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేదన్నారు.రెవిన్యూ అధికారులు పట్టాలు చేయాలంటే పెసా గ్రామ సభలు నిర్వహించి తద్వారానే పట్టాలు చేయాలనీ పెసా చట్టం చెబుతుందన్నారు ..పెసా చట్ట నిబంధనలను వెంకటాపురం,వాజేడు తహసీల్దార్ లు బేకతారు చేస్తున్నారని ఆరోపించారు.వలస గిరుజనేతరులు అక్రమంగా క్రయ విక్రయాలు జరిపి బహుళ అంతస్తులు నిర్మించుకుంటుంటే పంచాయితీ అధికారులు,రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తూ ఉంటున్నారని ఆరోపించారు. గిరిజనేతరుల ఆక్రమణ లో వున్న ప్రభుత్వ భూముల పై ఎల్ టి అర్ కేసులు నమోదు చేయాలనీ అధికారులను డిమాండ్ చేసారు.వెంకటాపురం మండల కేంద్రంలోని 1/70 చట్టం విరుద్దంగా నిర్మిస్తున్న భవనాలను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. రెవిన్యూ అధికారులు 1/70 చట్టం అమలు చేయకుంటే తుడుం దెబ్బ ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం ముందు ప్రత్యక్ష ఉ ద్యమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు .సర్వే నెంబర్ 68 లోని గ్రామ కంఠ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకో వాలని డిమాండ్ చేశారు.
వెంకటాపురం తహసీల్దార్ ఎల్ టి ఆర్ చట్టాన్ని అమలు చేయకుండా అక్రమార్కులకు కొమ్ము కస్తూ ఉన్నాడని ఆయన మండిపడ్డారు. చట్టాన్ని అమలు చేసి ప్రభుత్వ భూములను కాపాడని తహసీల్దార్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ నీ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి మడకం చిట్టిబాబు జిల్లా కోశాధికారి కుచ్చింటి చిరంజీవి, మండల నాయకులు బొగ్గుల విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి...

## ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య



నిర్మల్ ,నవంబర్12(వుదయం ప్రతినిధి): ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. లక్ష్మణచందా మండలం వీచర గ్రామ కొనుగోలు కేంద్రంలో మంగళవారం సహకార శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సందర్శించారు.కేంద్రంలో రైతులు తరలించిన ధాన్యం నిల్వలను,వాటి నాణ్యతను, మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకు వచ్చేల విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.సన్న రకం ధాన్యం ఇప్పటివరకు ఎంత పరిమాణంలో కొనుగోలు చేశారు, ఇంకా ఎంత పరిమాణంలో ధాన్యం కేంద్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులను అడిగితెలుసుకున్నారు. గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటదివెంట ధాన్యం కొనుగోళ్లు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు.
సర్వే వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ప్రతి ఎన్యుమరేటర్లు సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు తమ పరిధిలోని ఏ ఒక్క ఇంటిని విడిచి పెట్టకుండా సర్వే నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు గ్రామంలో సర్వే పూర్తిచేసిన కుటుంబ వివరాలు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు, గ్రామ జనాభా, గ్రామంలోని బ్లాకులు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. సర్వే లక్ష్యాలను ప్రజలకు వివరించాలన్నారు. అధికారులు అడిగిన అన్ని వివరాలు తెలియజేసి సర్వే విజయవంతానికి సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్న కళ్యాణి, సివిల్ సప్లై డిఎం వేణుగోపాల్, డీఎస్ఓ కిరణ్ కుమార్, డీసీవో రాజమల్లు, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, ఎంపీడీఓ రాధ, రైతులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గా ఐలయ్య





పెద్దవంగర, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గా సోమారపు ఐలయ్య, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా పెండ్లి రవీందర్ రెడ్డి ఎన్నికైనట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఐలయ్య 25 ఏళ్లుగా మండల, జిల్లా స్థాయి నాయకత్వంలో పనిచేస్తూ సంఘం బలోపేతానికి విశేష సేవలు అందించారని తెలిపారు. ఆయనతో పాటు రవీందర్ రెడ్డి అందించిన సేవలను గుర్తించిన సంఘం వారికి సముచిత స్థానం కల్పించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా కమిటీలో పెద్దవంగర మండలానికి అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం



వెల్దండ నవంబర్ 12 (వుద యం ప్రతినిధి) రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండల కేంద్రంలోని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీల సందర్శన నిమిత్తం రావడంతో జిల్లా అధికారులు, మండల అధికారులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సభ్యుల జ్యోతి, శారద ఆనంద్ లకు మొక్కలను అందించి శాలువాలు కప్పి స్వాగతం పలికారు ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, జిల్లాస్థాయి ఐసిడిఎస్, పౌరసరఫరాల, బీసీ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు



గద్వాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ( డి ఐ ఈ ఓ) ఎమ్. హృదయ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల వివిధ రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉతిర్ణత శాతం పెంచాలిని, పలు సూచనలు సూచిచారు. ఇంకా కళాశాలకు సంబందించిన సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పద్మ, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చాగంటిని టీటీడీ నైతిక సలహాదారుగా నియమించడం పట్ల హర్షం

## మాతృదేవోభవ సత్సంగ జాతీయ ప్రధాన కార్యదర్శి శివలెంక నాగ ఉదయ లక్ష్మి



మేడ్చల్ నవంబర్ 12: కీసర మండలంలో శ్రీరామలింగేశ్వర్ కాలనీ మాతృదేవోభవ సత్సంగ కార్యాలయంలో సత్సంగం కార్యక్రమం మాతృదేవోభవ సత్సంగ జాతీయ ప్రధాన కార్యదర్శి శివలెంక నాగ ఉదయ లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మాతృదేవోభవ సత్సంగ జాతీయ అధ్యక్షుడు శ్రీ కే,బి శ్రీ ధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మా సంస్థ ప్రజల్లో మాతృభక్తి గురుంచి అవగాహన కార్యక్రమాలు చెబడుతోందని వృద్ధులైన మాత్రుమూర్తులందరికి సేవలందించే దృక్పదం లో వున్నానని తెలిపారు. ఆధ్యాత్మిక.నైతిక.విలువలు కాపాడటానికి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నైతిక సలహాదారుగా టీటీడీ లో నియమించడం సంతోషమని వారికి శు భాకాంక్షలు తెలియచేసారు. మాతృదేవోభవ సత్సంగ జాతీయ ప్రధాన కార్యదర్శి శివలెంక నాగ ఉదయ లక్ష్మి తన అభిప్రాయాన్ని తెలియ చేస్తూ ప్రఖ్యాత ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వర రావు గారిని టీటీడీ నైతిక సలహాదారుగా నియమించడం హర్షణీయం అన్నారు. ప్రస్తుత సమాజంలో నైతిక విలువలను కాపాడుకోవడం చాల అవసరమని.ఒక్క.విద్యార్థులకే కాదు అన్ని..వయస్సుల వారికి కూడ అవసరం అని అన్నారు.
అన్ని ఆధ్యాత్మిక సంస్థలు కూడ చాగంటి వారికి సహకరించే.దిశలో.వుండాలి అన్నారు. అందుకు టీటీడీ యాజమాన్యం ప్రభుత్వం తప్పక సంఘాలతో.కూడి తిరుమల వైభవాన్ని మరింతగా.ముందుకు తీసుకుని సాగుతుందని ఉదయ లక్ష్మి అన్నారు. మాతృదేవోభవ అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తుందని. తమవంతు కృషిగా సహరిస్తామని.చెప్పారు. టీటీడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నమని అన్నారు ఈ సభలో సభ్యులు డాక్టర్ అంజనీ దేవి.వీరాంజనేయులు సరిత సంస్థ రాజు నాగేందర్ పలువురు పాల్గొన్నారు

# నాయకులను తయారు చేయడమే నాయకత్వ లక్షణం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వూ దయం ప్రతినిధి బోడపాటి వరప్రసాద్నాయకులను తయారు చేయడం నాయకత్వ లక్షణమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అన్నారు అమరావతిలో జరిగిన వర్క్ షాప్ పై మంత్రి స్పందిస్తూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన మార్క్ ఈ బడ్జెట్లో సుస్పష్టంగా కని పించిందని, కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చూస్తే ప్రతి ఒక్కరికి ఈ విషయం అవగతం అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజైన మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2024–25 బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుందని, అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్ ఉందని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ పెద్ద పీట వేశారని సుభాష్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సమతుల్యత పాటించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి' జై' కొడుతున్నారని, ఇది మంచి శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారని మేధావులు విశ్లేషిస్తున్నారని, సామాన్య, మధ్యతరగతి ప్రజల నుంచి, విద్యావంతుల వరకు బడ్జెట్ కేటాయింపులపై సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవం స్పష్టంగా కనిపిస్తుందని మంత్రి సుభాష్ తెలిపారు. "నాడు ఒక్కో కుటుంబంలో ఒక ఉద్యోగి ఉండాలనే నినాదం నుంచి ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త" ను తయారు చేయాలనే నినాదం, దృఢ సంకల్పంతో ప్రభుత్వం వడివడిగా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, అవకాశాల కల్పన, సంపద సృష్టి, మౌలిక సదుపాయాలు, సహజ వనరులు, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, ఈ వనరులను, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను, అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటే భావితరాలు కు ఒక స్వర్ణ యుగమే అని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ చీకటి పాలనను అధిగమించి ప్రగతి పునః ప్రారంభనికి ఇది తొలిమెట్టుగా చెప్పుకోవచ్చు అన్నారు. గత



జగన్ ప్రభుత్వం అభివృద్ధి వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. లోప భూయిష్ట ఎక్సైజ్, ఇసుక విధానాలు, సహజ వనరుల దోపిడీ, అరాచక కార్యక్రమాలుతో రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొట్టారన్నారు. స్థానిక సంస్థల నిధులు సైతం దారి మళ్ళించి, ముఖ్యమైన ప్రాజెక్టులు సైతం గాలికి వదిలేసారు అన్నారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల నిధులు దారి మళ్ళించి వారి పురోభివృద్ధికి ఆటంకం తొలగించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు నాయుడు హైదరాబాదును తీర్చి దిద్దిన తీరు వర్ణనాతీతంగా మంత్రి అభివర్ణించారు. అంతకుమించి ప్రస్తుతం ఊహకు అందని రీతిలో ఐదు కోట్ల ఆంధ్రుల కలల సౌధం, రాజధాని అమరావతి ని తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముఖ్యంగా బడ్జెట్లో అన్నదాతకు అగ్ర తాంబూలం వేసి వ్యవసాయ రంగానికి ఊపిరి పోసారన్నారు. విద్యా, వైద్య రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు. అలాగే పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పారు. 2024 –25 బడ్జెట్లో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ అమలుకు భారీగా నిధులు కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం కలిగిందన్నారు. గ్రేట్ విజనరీ, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో తాను పనిచేయడం ఎంతో ఆత్మసంతృప్తి కలిగిస్తుందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి రూ.39 వేల కోట్లు కేటాయించి బీసీల పట్ల సీఎం కున్న ప్రేమను చాటి చెప్పారన్నారు. త్వరలోనే బీసీల రక్షణ చట్టం కూడా రూపుదిద్దుకుంటుందన్నారు. రాష్ట్రంలోని బిసి స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో డీఎస్సీ కు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు అమోఘమని మంత్రి సుభాష్ వ్యాఖ్యానించారులి. లిరానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనయే ధ్యేయంగా సాగుతున్న కృషిలో భాగంగా రూ. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, టాటా స్టీల్ సంస్థ 1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం కూడా శుభపరిణామం అన్నారు. ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో 40వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు రావటం పట్ల మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రూపకల్పనలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగుతామని, కూటమి ప్రభుత్వంపై ప్రజా దీవెనలు ఇలాగే నిరంతరం కొనసాగించాలని మంత్రి సుభాష్ ప్రజలను కోరారు

# కోనాపూర్ చెరువులో చేప పిల్లల విడుదల

మెదక్, ( 2024 నవంబర్ 12 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఊర చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు. మూడు రకాల చేప పిల్లలు కలిసి మొత్తం 58,630 విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రంజిత్, ఏ ఓ రాజనారాయణ, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మత్స్యకార సంఘం సభ్యులు దయాకర్, శ్రీకాంత్, రంజిత్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మూడు మండల ప్రముఖులు



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 12 (వుదయం): ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే విజయరమణ రావు నివాసంలో సుల్తానాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ చందర్ రావు, గట్టేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజమౌళి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, వేగోలపు శంకర్ తదితరులు బీఆర్ఎస్‌ను వీడి ఎమ్మెల్యే విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.
వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, ఎమ్మెల్యే విజయరమణ రావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాన్నాయక దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్ తదితర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన మహా ఆది సేవ సమితి సభ్యులు

## సీనపల్లి విజయ్ కుమార్.





సంగెం నవంబర్ 12 వుదయం ప్రతినిధి వర్ధన్నపేట మండల కేంద్రంలోని మహా ఆది సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్, విక్రమ్ కుమారు సౌజన్యంతో రాయపర్తి మండలం బురన్ పల్లి గ్రామానికి చెందిన బలే రమ్య తండ్రి ఎల్లయ్య టిఆర్ఆర్ మెడికల్ కాలేజీ హైదరాబాద్ లో ఫ్రీ సీట్ సాధించి కాలేజీ ఫీజు కట్టేందుకు ఇబ్బందులు పడుతున్న పేదింటి విద్యార్థిని చదువుకు దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న రమ్యకు సాయం చేసి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. మహా ఆది సేవ సమితి అండగా నిలిచింది. నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలనే పట్టుదాల కలిగిన ప్రతి దళిత కుటుంబానికి మహా ఆది సేవాసమితి అండగా ఉంటుందని విద్య పరమైన ఎలాంటి సహాయమైన చేస్తామని ప్రతి ఒక్కరు సమయాన్ని వృధా చెయ్యకుండా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యకి పేదరికం అడ్డు కాదని తల్లిదండ్రులు పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బాల్య దశ నుండే సరైన శిక్షణ అవసరమని నేటి సమాజంలో మొబైల్ ఫోన్లకు, టివి లకు దూరంగా ఉంచాలని కోరారు. దీంతో డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్ కు విద్యార్థి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు మహా ఆది సేవ సమితి ఆధ్వర్యంలో ఉన్నత చదువులు చదివే 197 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సీనపల్లి విక్రమ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు జోగుల కుమారస్వామి, పసులాది నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# లగచర్ల ఘటన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్



హైదరాబాద్,నవంబర్12(వుదయం ప్రతినిధి): ప్రతీక్ జైన్ IAS కు పరామర్శల వెల్లువ ఐఏఎస్ 2017 బ్యాచ్ కు చెందిన ప్రతీక్ జైన్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ కన్న ముందు రంగారెడ్డి జిల్లాలో అడిషనల్ కలెక్టర్ పోస్టింగ్ చేశారు మంచి పనితీరుతో రంగారెడ్డి జిల్లాలో గుర్తింపు తెచ్చుకున్నారుప్రతీక్ జైన్ ను చీఫ్ సెక్రటరీతో పాటు పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, సొంత బ్యాచ్ ఐఏఎస్ లు పరామర్శించారుఐఏఎస్ అధికారుల సంఘంకూడా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ IAS పై జరిగిన సంఘటనను తీవ్రంగా పరిగణిస్తుంది.

# 16 న కలెక్టరేట్లు, ఆర్.డి.ఓ, ఎం.ఆర్.ఓ కార్యాలయాల ముట్టడి



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11 ( వుదయం ):రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్ షిప్ లనుతక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ నెల 16 తేదిన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపడతారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ మాజీ సభ్యుడు కృష్ణయ్య తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదేశాల మేరకు 16 న జగిత్యాల జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు కళాశాలను బహిష్కరించి జగిత్యాల జిల్లాలోని కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయలు, ఎం.ఆర్.ఓ కార్యాలయాలను ముట్టడిస్తామని జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దండుగుల వంశీ ఓ ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ ఫీజు బకాయిలు 4000 కోట్లు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను అనుగుణంగా విద్యార్థుల స్కాలర్ షిప్ ను 5500 నుంచి 20 వేలకు పెంచుతూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే 11 నెలలకు గడిచిన్నప్పటికీ ఇంతవరకు స్కాలర్షిప్ లకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్లో కేటాయించకపోవడం తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల దురదృష్టమని అన్నారు.

# ఆర్మీనియా నుంచి వాపస్ వచ్చిన జగిత్యాల జిల్లా వాసి

## ఏజెంట్ మూడున్నర లక్షలు ముంచేశాడని 'ప్రవాసీ ప్రజావాణి' లో ఫిర్యాదు




జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11( వుదయం ):యూరప్ లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మూడున్నర లక్షల రూపాయలు తీసుకున్న ఏజెంట్ ఆర్మీనియాకు తీసుకెళ్లి అక్కడి నుంచి వాపస్ పంపించాడని తనకు న్యాయం చేయాలని ఒక బాధితుడు మంగళవారం హైదరాబాద్ లోని 'ప్రవాసీ ప్రజావాణి' లో ఫిర్యాదు చేశాడు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం అయితుపల్లి కి చెందిన కూన రాములు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఒక లైసెన్సుడ్ ఏజెన్సీ ద్వారా గత సెప్టెంబర్ 25న ఆర్మీనియాకు వెళ్లి అక్కడ ఉద్యోగం లభించక జనవరి 30న వాపస్ వచ్చాడు. ఆర్మీనియా నుంచి వాపస్ రావడానికి లక్షా 45 వేల రూపాయలు ఖర్చు చేశానని ఆయన తెలిపారు.

# కొండగట్టులో భక్తుల రద్దీ

చొప్పదండి, ,నవంబర్12(వుదయం ప్రతినిధి): కార్తీక మాసం నేపథ్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామివారిని మంగళవారం దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి, ఆలయ ప్రధాన ద్వారం ముందర ఉన్న రావి చెట్టు వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, స్వామివారి సేవలో తరిస్తున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

# గీత కార్మికుల ఉపాధి కై చర్యలు చేపట్టండి

## రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ.




హైదరాబాద్,నవంబర్12(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణ అన్నారు. ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రకృతి పానీయం స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేయాలని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని అన్నారు.
యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని అందుకు సంబంధించిన మిషనరీని నిర్మాణం చేశారన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బొలగాని జయరాములు, చౌగాని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, గాలి అంజయ్య, మడ్డి అంజిబాబు, బాల్నే వెంకట మల్లయ్య, బండ కింది అరుణ్, వి. వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.,

# విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం

## మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి – లక్ష్మణ్






జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11( వుదయం ):పట్టణంలోని విద్యా నగర్ గౌతమ హై స్కూల్లో నూతంగా ఏర్పాటు చేసిన గేమ్స్, లైబ్రరీ మ్యూజిక్, కంప్యూటర్ ల్యాబ్, ఆన్ లైన్ స్టూడియో లను ప్రారంభించిన పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి – లక్ష్మణ్
ఈ సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కు పాఠశాల యాజమాన్యం కంది కైలాసం అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, చిన్నారులు ఘన స్వాగతం పలికారు.
ఈసందర్భంగా చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు గేమ్స్, లైబ్రరీ, మ్యూజిక్, కంప్యూటర్ ల్యాబ్, ఆన్ లైన్ స్టూడియో లను సద్వినియోగం చేసుకుంటూ చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా విద్య అభివృద్ధి చెందుతారన్నారు. విద్యార్థులు విద్యాతో పాటు, క్రీడ నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చన్నారు.

# పారిశుద్ధ కార్మికుని గొప్ప మనసు

## –మరొకసారి తమ నిజాయితీ చాటుకున్న సివిల్ కాంటాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడు



రామకృష్ణాపూర్ /నవంబర్ 12(వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక ఆర్ కే సి ఓ ఏ క్లబ్ ఎదురుగా ఉన్న స్పెషల్ ఏ –17 క్వార్టర్ లో నివాసముంటున్న సింగరేణి అధికారి జయంత్ కుమార్ ఎస్ ఆర్ పి లో ఉన్న ఓపెన్ కాస్ట్ గనిలో అడిషనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం బి – జోన్ సివిల్ మెయింటెనెన్స్ లో భాగంగా తన ఇంటికి చెత్త తీసుకోని వెళ్లడానికి వచ్చిన ట్రై సైకిల్ లో చెత్తను వేయడం జరిగింది, పారవేసిన చెత్తలో సుమారు 40000 రూపాయలు విలువ గల ఐదు గ్రాముల బంగారు ఉంగరం పోయింది. ఇట్టి విషయం గ్రహించిన సదరు అధికారి సివిల్ సూపర్ వైజర్ సదానందం కి ఫోన్ చేసి జరిగిన విషయం తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి చెత్త బండి కార్మికుడైన ఫతకాల శాంత్ కుమార్, ఇతర మహిళా కార్మికులు చెత్తను పారవేసిన డంపు యార్డ్ దగ్గర గంటసేపు చేత్తలో వెతకగా ఉంగరం దొరికింది. ఆ ఉంగరాన్ని అధికారి కుటుంబానికి అప్పగించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తమ ఉంగరాన్ని వెతికి అప్పగించిన బి జోన్ పారిశుద్ధ కార్మికులని, సూపర్ వైజర్ కి ఆ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజపేటలో రెండో రోజు ఉత్సాహంగా సాగిన క్రీడలు

యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 12 వుదయం ప్రతినిధి:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదవ జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో రెండవరోజు మంగళవారం రసవత్తనంగా జరిగాయి. అథ్లెటిక్స్ అండర్-14 విభాగంలో 200 మీటర్స్ మహేష్ ప్రథమ బహుమతి (స్టేషన్ ఘనాపూర్), ఎం.చైతన్య ద్వితీయ బహుమతి చందూర్.అండర్ -14 విభాగంలో 600 మీటర్స్ లో ఎం.మహేష్(స్టేషన్ ఘనాపూర్) ఎం.చైతన్య ద్వితీయ బహుమతి (చండూర్),అండర్-14 విభాగంలో లాంగ్ జంప్ ఎం. మహేష్ ప్రథమ బహుమతి (స్టేషన్ ఘనపూర్), కె.అరవింద్ ద్వితీయ బహుమతి (స్టేషన్ ఘనపూర్) అండర్-17 విభాగంలో ఆర్. ప్రణయ్ ప్రథమ బహుమతి (స్టేషన్ ఘనాపూర్) ప్రవీణ్ ద్వితీయ బహుమతి (హుజూర్ నగర్) అండర్-17 విభాగంలో



500 మీటర్స్ లో ఎన్ శివ ప్రథమ బహుమతి (తిప్పర్తి) కె.అభినయ్ కుమార్ ద్వితీయ బహుమతి (భువనగిరి) అండర్-19 విభాగంలో బి.గోపీచంద్ ప్రథమ బహుమతి (మిర్యాలగూడ),సి. హెచ్ ప్రవీణ్ ద్వితీయ బహుమతి (స్టేషన్ ఘనాపూర్), అండర్-19 డిస్కస్ త్రో ఎ.శంకర్ ప్రథమ బహుమతి (స్టేషన్ ఘనాపూర్) ప్రవీణ్ ద్వితీయ బహుమతి (జనగాం),లాంగ్ జంప్ అండర్-19 విభాగంలో కార్తీక్ రాజ్ ప్రథమ బహుమతి (మునగాల) జి.అజయ్ కుమార్ ద్వితీయ బహుమతి (భువనగిరి) దక్కించుకున్నారు. ఈ క్రీడ పోటీలను జోనల్ ఆఫీసర్ విద్యా రాణి, డి సి ఓ జగదీశ్వర్ రెడ్డి,స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్, పిడి వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు తదితరులు పర్యవేక్షించారు.

# ఆహార హక్కుకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

**ఆహార భద్రత హక్కును హరిస్తే సహించం,**
**అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి,**
**ఫిర్యాదు బాక్సును పెట్టాలి,**
**జిల్లాలో కలెక్టర్ పనితీరు బాగుంది,**
**తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,**




నాగర్ కర్నూల్ నవంబర్ 12(వుదయం ప్రతినిధి)జాతీయ ఆహార భద్రత చట్టం 2013, అమలు పై మంగళవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో, తెలంగాణ ఆహార కమిషన్ సభ్యులు ,ఓరుగంటి ఆనంద్,రంగినేని శారద, బుక్య జ్యోతి మరియు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తోకలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,తొలుత పౌర సరఫరాలు, ఐసిడిఎస్, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజన పథకం, వైద్యశాఖ తదితర శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, అంగన్వాడీ కార్యకర్తలతో ఆహార భద్రతలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి , కమీషన్ సభ్యులు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... జాతీయ ఆహార భద్రత చట్టం అమలులో భాగంగా కమీషన్ రాష్ట్ర వ్యాప్తంగా విసృతంగా పర్యటిస్తూ పర్యవేక్షిస్తుందన్నారు. అందులో భాగంగానే నేడు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి వెల్దండ మండలాల్లో కమిషన్ సభ్యులతో కలిసి అంగన్వాడీలు, వసతి గృహాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థకు సంబంధించి తనిఖీలు నిర్వహించానన్నారు. జిల్లాలో నేడు నిర్వహించిన తనిఖీలు సంతృప్తిని ఇచ్చాయన్నారు. కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్యాశాఖ, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజనం పథకం పై తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఫోర్టి ఫైడ్ బియ్యంపై జిల్లాలోని వసతి గృహాలలోను, అంగన్వాడీ కేంద్రాలలోను అవగాహన ఉండడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

జిల్లాలో మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకుంటున్న కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలో పనిచేయడం జిల్లా విద్యా వ్యవస్థకు మంచి శుభపరిణామం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆకలి తీర్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా కొన్ని చోట్ల సంక్షేమ వసతి గృహాలలో కొన్ని సమస్యలు గుర్తించడం జరిగిందని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. రాబోయే రోజులలో మన రాష్ట్రాన్ని ఆరోగ్యకర సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కమీషన్ లక్ష్యమని చైర్మన్ అన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం అమలును సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టంగా అమలు జరిపి జిల్లాను రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా సహకరించాలని కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అధికారులను కోరారు.

జిల్లాలో నేడు పర్యటించిన తరుణంలో వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో రుచికరమైన భోజనాన్ని విద్యార్థులు భోజనం చేయడం గమనించామన్నారు. ఒకటి రెండు చోట్ల విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఆహార విషయంలో మెనూ ప్రకారం లేకపోవడంపై సంబంధిత సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, లోపాలను సరిచేసుకుని నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. కల్వకుర్తి వెల్దండ మధ్యాహ్నం భోజన పథకంలో వంట ఆహార పదార్థలు శ్రేష్టంగా ఉన్నాయన్నారు. అధికారులు శ్రద్ధాశక్తులతో పనిచేసి పిల్లల ఆహార భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్రతి రేషన్ దుకాణానికి బోర్డు, ఫిర్యాదుల పెట్టే, డీలరు అధి కారుల పేరు ఫోన్ నెంబరు తదితర వివరాలు కచ్చితం గా ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు పాలు, గుడ్లక సరఫరాకు సంబంధించి ఇండెంట్ సరిపడా ఇవ్వాలని అన్నారు. పోషకాహార పంపిణీలో అంతరాయం రాకుం డా చర్యలు తీసుకోవాలని శిశు సంక్షేమ శాఖ అధికారు లను ఆదేశించారు.

నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి,
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

ఈ సమీక్షాలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ %""%.. జాతీయ ఆహార భద్రత చట్టం -2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మెనూ ప్రకారం హాస్టళ్లలో పౌష్టిక ఆహారం అందేలా పర్యవేక్షిస్తామన్నారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారం అందించాలని, అధికారులంతా శ్రద్ధ వహించాలన్నారు. వెల్దండ మండలంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ నందు వసతులు, మూత్రశాలలు లేదని ఫుడ్ కమీషన్ చైర్మన్ దృష్టికి రావడం పట్ల అక్కడి పరిస్థితులను వెంటనే పరిశీలించి నివేధికను సమర్పించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెల్దండ తాహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప లుచోట్ల అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాపులు, పాఠశా లలు, గురుకులాలు సందర్శించామని తెలిపారు.

# వుదయం ఎఫెక్ట్

## అధికారుల చొరవతో ప్రారంభంమైన సమగ్ర కుటుంబ సర్వే



బెల్లంపల్లి, నవంబరు12 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ, ఇంటి ఇంటి కులగణన సర్వేను తాండూర్ మండలం చౌటపల్లి గ్రామ పంచాయతీలోని లింగదరిగూడెం గ్రామ ప్రజలు కులం విషయంలో సర్వేను బహిష్కరించారు. సర్వేను బహిష్కరించిన కథనాన్ని వుదయంలో లింగదరి గూడెంలో సమగ్ర కుటుంబ సర్వే బహిష్కరణ అని ప్రచురించగా.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూర్ ఎంపిడిఓ శ్రీనివాస్, ఆర్ఐ అంజన్ కుమార్ తో కలిసి లింగదరిగూడెం కుల పెద్దలతో మాట్లాడారు. మీకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సర్వేను బహిష్కరించడం సబబుకదాని అన్నారు. ప్రజలు మాట్లాడుతూ.. మాకు ప్రభుత్వం జారీ చేసిన కులం ధ్రువీకరణ పత్రం ఆధారంగానే సర్వే చేయాలని కుల పెద్దలు అధికారులను కోరారు. కుల ధ్రువీకరణ సర్టిఫికేట్ ఆధారంగానే కులం నమోదు చేస్తామని అధికారులు చెప్పడంతో మంగళవారం సర్వే ను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసంత, గ్రామస్తులు, కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం

## - అదనపు కలెక్టర్ మాధురి



గుమ్మడిదల మండలం ,నవంబర్12(వుదయం ప్రతినిధి): రైతుల నుంచి ప్రతిధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు నల్లవల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, గోడౌన్లో గన్ని సంచులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ గంగాభవాని, ఐకెపి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నా

# సేవాజ్యోతి శరణాలయంలో జాస్మిని జన్మదిన వేడుకలు



బెల్లంపల్లి, నవంబరు12 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండలంలోని సేవాజ్యోతి శరణలయంలో తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న దుర్గం పద్మ కూతురు జాస్మిని రెండవ జన్మదిన వేడుకలను సేవాజ్యోతి శరణలయంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు.ఇలాగే ప్రతి సంవత్సరం తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేస్తానని ఆమె పేర్కొన్నారు, సందర్భంగా నిర్వహకులు గజేల్లి శ్రీదేవి శ్రీరాములు, మాట్లాడుతూ.అనంతరం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి గజ్జెల్లి సగర-సేవాజ్యోతి మాట్లాడుతూ. జాస్మిని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మంచి విద్యావంతులుగా లుగా ఎదగాలని శుభాశీస్సులు తెలియజేస్తు దీవించారు, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు స్వప్న సగర కొంకటి, కృష్ణ, అభినవ సంతోష్ శరణాలయం మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేని స్థావరంలో నిల్వ చేసిన మందులు సీజ్ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్ - అశ్వినికిమార్



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : విశ్వనీయ సమాచారం మేరకు యాదాద్రి భువనగిరి భూదాన్ పోచంపల్లి లో ఆకుల గోపీనాధ్ లైసెన్స్ లేని ప్రదేశంలో మందులను నిల్వ చేయడంతో జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని కుమార్ తనిఖీ చేసి సదరు వ్యక్తి పే డ్రగ్ అండ్ కాస్మొటిక్స్ ఆక్ట్ 1940 ప్రకారం కేసు నమోదు చేసి చౌటుప్పల్ కోర్టులో అప్పుజెప్పడం జరిగింది అన్నారు తెలిపారు.

డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ... ఎవరైనా ఇల్లీగల్ గా వ్యాపారం చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

# స్వాముల శరణు ఘోషతో మారుమోగుతున్న అయ్యప్ప ఆలయం

## - వచ్చేనెల 6 తేదీ ఆలయ ద్వితీయ వార్షికోత్సవానికి సన్నాహాలు



జిన్నారం మండలం,నవంబర్12(వుదయం ప్రతినిధి): ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అయ్యప్ప స్వాములు సర్వం సిద్ధం చేస్తున్నారు. కాగా అయ్యప్ప ఆలయంలో ఇటీవలే గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున మండల దీక్షలను చేపట్టారు. ఉదయం సాయంత్రం వేళల్లో అయ్యప్ప నామస్మరణతో గ్రామంలో శరణు ఘోష మారుమోగుతోంది. వచ్చేనెల 6 తేదీన ఆలయ ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు సన్నాహాలు చేపట్టారు. గ్రామానికి చెందిన వీరయ్య గురుస్వామి 30 సంవత్సరాలుగా మాల ధారణ చేస్తూ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలిచారు. అయ్యప్ప స్వామి సన్నిధానంలో నిత్యం స్థానిక సాములు జింకల శ్రీనివాస్ మధు పూజారి నందు మంగలి కృష్ణ లక్ష్మణ్ కొరివి ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి.

# కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

## - ఆర్డీవో రవీందర్ రెడ్డి

## ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ అందిస్తామని హామీ





జిన్నారం మండలం ,నవంబర్12(వుదయం ప్రతినిధి): బొల్లారం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ఓపెన్ డ్రైనేజీలో పడి మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి కార్మిక సంఘాల నాయకులు తోటి పారిశుద్ధ్య కార్మికులు మద్దతుగా నిరసన దీక్షకు దిగారు. పాత మున్సిపల్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు దీక్షకు దిగడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ మేరకు ప్ల కార్డులు పట్టి కమిషనర్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న ఆర్డీవో రవీందర్ రెడ్డి బొల్లారం సందర్శించి నిరసనకారులతో మాట్లాడారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు. ఈ మేరకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ బెనిఫిట్స్ అందేలా చూస్తామన్నారు. కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్తో ఫోన్లో మాట్లాడి ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే జిఎంఆర్ డబల్ బెడ్ రూమ్ కుటుంబానికి అందించేలా కలెక్టర్ తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కాగా ఈ మేరకు మున్సిపల్ కౌన్సిల్లో ఆమోదం తెలుపుతూ తీర్మానం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. దీంతో స్థానిక నాయకుల చర్చల మేరకు నిరసనకారులు ధర్నా విరమించారు.

రెండు గంటల పాటు చేపట్టిన నిరసన ధర్నాతో ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ జామ్ ఏర్పడి అంతరాయం కలిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు మున్సిపల్ మేనేజర్లు మల్లికార్జున్ నిర్మలారెడ్డి కౌన్సిలర్లు శ్రీకాంత్ యాదవ్ సాయి కిరణ్ రెడ్డి కార్మిక సంఘాల నాయకులు నాగేశ్వరరావు, సంఘ సేవకులు ఆనంద కృష్ణారెడ్డి, నాయకులు గుండ్ల మహేందర్రెడ్డి రాజగోపాల్ పారిశుద్ధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన డి సి ఓ


రాయపర్తి నవంబర్ 12( వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో జరుగుతున్న పదవ జోనల్ స్థాయి క్రీడా పోటీలలో విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ క్రీడా పోటీల్లో భాగంగా అండర్ 14, 17, 19 విభాగాలలో వలు క్రీడలలో నిర్వహించిన పోటీలలో భాగంగా షాట్ పుట్ అండర్ 17 విభాగంలో మొదటి ప్లేస్ లో రాయపర్తి గురుకుల పాఠశాలకు చెందిన కే. స్పందన నిలిచింది. అండర్ 14 విభాగంలో జి. అంజలి నరసింహుల పేట మొదటి ప్లేస్ లో నిలిచారు. అండర్ 14 క్యారమ్స్ లో విజేతలుగా హసన్పర్తి పాఠశాల చెందిన విద్యార్థులు గెలుపొందారు. చెస్ ఆటలో



అండర్ 17 విభాగంలో మడికొండ పాఠశాల, అండర్ 19 విభాగంలో మహబూబాబాద్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. వీటితోపాటు అండర్ 14 ఖో ఖో విభాగంలో రాయపర్తి ,మడికొండ పాఠశాలలు ఫైనల్ కు చేరుకున్నట్లు రాయపర్తి సాంఘిక సంక్షేమ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సరిత తెలిపారు.

వలు విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు వరంగల్ డిసిఓ అపర్ణ ,ప్రిన్సిపల్ సరిత బహుమతి ప్రదానాన్ని చేసారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొంటున్నారని, క్రీడల్లో గెలుపోటములు సహజమని విద్యార్థులు క్రీడా స్ఫూర్తి తో ముందుకు సాగాలని వరంగల్ డిసిఓ అపర్ణ తెలిపారు.





# బిజినెస్





## ఒడుదొడుకుల్లో కొనసాగుతున్న స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ మార్కెట్లలో వరుసగా రెండో రోజు అదే ఊగిసలాట నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో పాటు ఈ వారంలో వెలువడబోయే ద్రవ్యోల్బణ గణాంకాలపై మదుపర్లు దృష్టిపెట్టడంతో మంగళవారం కూడా సూచీలు ఊగిసలాడుతున్నాయి. 250 పాయింట్లకు పైగా లాభాల్లో మొదలైన సెన్సెక్స్ కాసేపటికే ఆరంభ లాభాల్లో కొంత కోల్పోయింది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 77 పాయింట్లు పెరిగి 79,591 వద్ద, నిఫ్టీ 37 పాయింట్ల లాభంతో 24,179 వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 1 పైసా పెరిగి 84.39గా ట్రేడ్ అవుతోంది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హిందాల్కో, ఐసీఐసీఐ బ్యాంక్, ఓఎన్జీసీ, ట్రెంట్ షేర్లు రాణిస్తుండగా.. బ్రిటానియా, ఏషియన్ పెయింట్స్, రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. అమెరికాలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోయే రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలపై మదుపర్లు ఆశాజనకంగా ఉన్నారు. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో అమెరికా సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఎస్ అండ్ పీ 500 సూచీ 0.10శాతం, నాస్‌డాక్ 0.06శాతం, డోజోన్స్ 0.69శాతం మేర పెరిగాయి. అయితే, ఆసియా-పసిఫిక్ మార్కెట్లు మాత్రం మంగళవారం మిశ్రమంగా కదలాడుతున్నాయి. హాంగ్‌కాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 1.1శాతం మేర కుంగింది. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.38శాతం, దక్షిణ కొరియా కోస్పి సూచీ 0.88శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ మాత్రం 0.54శాతం లాభాల్లో ఉంది.

## ఓఎన్‌జిసికి బంఫర్ లాభాలు

దేశంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి కంపెనీ, ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జిసి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 17 శాతం వృద్ధితో రూ. 11,984 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 10,238 కోట్ల లాభాలు నమోదు చేసింది. అదే సమయంలో రూ. 35,163 కోట్లుగా ఉన్న రెవెన్యూ..

గడిచిన క్యూ2లో 4 శాతం తగ్గి రూ. 33,881 కోట్లుగా ప్రకటించింది. సోమవారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో ఇన్వెస్టర్లకు డివిడెండ్‌ను అందించాలని నిర్ణయించారు. ఆర్థిక సంవత్సరం 2024-25గాను మధ్యంతర డివిడెండ్ కింద ప్రతీ రూ. 5 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ. 6 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. దీని రికార్డ్ తేదిని




నవంబర్ 20గా ప్రకటించింది. సోమవారం ఎన్ఎస్ఇలో ఓఎన్‌జిసి షేర్ విలువ 2.02 శాతం తగ్గి రూ. 257.25 వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) 2024 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 63 శాతం వృద్ధితో రూ. 2,374 కోట్ల నికర లాభాలు సాధించింది. వడ్డీయేతర ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 1,458 కోట్ల లాభాలు నమోదు చేసింది.

2023 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఐ స్థూల నిరుర్ధక ఆస్తులు 5.84 శాతంగా ఉండగా.. గడిచిన క్యూ2 ముగింపు నాటికి 143 బేసిస్ పాయింట్లు మెరుగు పడి 4.41 శాతానికి తగ్గాయి.


నికర నిరర్ధక ఆస్తులు 1.54 శాతం నుంచి 0.94 శాతానికి దిగివచ్చాయి. క్రితం క్యూ2లో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ. 19,872 కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 16,659 కోట్ల ఆదాయం చోటు చేసుకుంది. క్రితం క్యూ2లో నికర వడ్డీ ఆదాయం 4 శాతం వృద్ధితో రూ. 5,986 కోట్లుగా.. వడ్డీయేతర ఆదాయం 49 శాతం ఎగిసి రూ. 2,518 కోట్లకు చేరింది.



## ట్రంప్ పాలనా కాలంలో రూపాయి మరో 8-10% క్షీణించొచ్చు

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండో హయాంలో, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 8-10% క్షీణించే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక అభిప్రాయపడింది. ట్రంప్ తొలివిడత పాలనా కాలంలో రూపాయి విలువ 11% డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ సోమవారం జీవనకాల కనిష్ఠమైన 84.39 తాకింది. మరికొంత కాలం రూపాయి విలువ క్షీణత కొనసాగి, ఆ తర్వాత బలపడుతుందని అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ విజయం సాధించాక.. స్టాక్ మార్కెట్లు, క్రిప్టో కరెన్సీల వంటి పెట్టుబడి సాధనాల వైపు మదుపర్ల ఆసక్తి పెరిగింది. ప్రధాన క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ విలువ సోమవారం 82,000 డాలర్ల రికార్డు స్థాయికి చేరడం మదుపర్ల దూకుడుకు అద్దం పడుతోంది. 'భారత్‌కు ట్రంప్ విజయం సవాళ్లు, అవకాశాలను అందించొచ్చు. ఆ దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాల పెంపు, హెచ్-1బీ వీసాలపై ఆంక్షలు, డాలరు బలోపేతానికి చర్యల వంటివి మన ఆర్థిక వ్యవస్థ ఒడుదొడుకులకు కారణం అయ్యే అవకాశముందని నివేదిక తెలిపింది. అయితే చైనా ప్లస్ వన్ విధానం మరింత విస్తరించి, దీర్ఘకాలంలో భారత్ తయారీ రంగ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు అవకాశం ఉంద'ని ఎస్‌బీఐ తెలిపింది.

## కొత్త ఫీచర్‌తో సగం ధరకే ఫుడ్ అందించనున్న జొమాటో




ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో ప్రత్యేక ఫీచర్‌ని తీసుకొచ్చింది. జొమాటో ఈ కొత్త ఫీచర్‌కి 'ఫుడ్ రెస్క్యూ' అని పేరు పెట్టింది. ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు రద్దు చేసిన ఆర్డర్‌లను తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఆహారాన్ని వృధా చేయడాన్ని నిరోధించేందుకు జొమాటో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఫీచర్‌ని ఉపయోగించడం ద్వారా మీరు చాలా తక్కువ ధరలకు ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవచ్చు. జొమాటో సహ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ రద్దు చేసిన ఆర్డర్‌లను జొమాటో ఏమాత్రం ప్రోత్సహించదని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ%లో రాసుకొచ్చారు. ఆర్డర్ క్యాన్సల్ చేయడం ద్వారా ఆహారం వృథా అవుతోంది. జొమాటోపై కఠినమైన విధానం, ఆర్డర్ రద్దు విషయంలో నో-రీఫండ్ పాలసీ ఉన్నప్పటికీ కస్టమర్లు 4 లక్షల ఆర్డర్‌లను రద్దు చేశారని ఆయన చెప్పారు. ఇది మాకు ఆందోళన కలిగించే అంశమని, ఆహారాన్ని వృధా చేయడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అరికట్టాలన్నారు. అందుకే ఫుడ్ రెస్క్యూ ఫీచర్‌ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే, రెస్టారెంట్ భాగస్వామి ప్రారంభ ఆర్డర్ కోసం చెల్లించబడుతుంది. ఆర్డర్ రద్దు చేయబడి, కొత్త కస్టమర్ దానిని క్లెయిమ్ చేస్తే.. అతను అమౌంట్‌లో కొంత భాగాన్ని డిస్కౌంట్ పొందుతాడు. ఫుడ్ రెస్క్యూ ఫీచర్‌లో పాల్గొనకూడదనుకునే భాగస్వాములు తమ భాగస్వామి యాప్, డ్యాష్‌బోర్డ్‌ని ఉపయోగించి సులభంగా నిలిపివేయవచ్చు. కొత్త కస్టమర్‌కు ప్రారంభ పికప్, చివరి డెలివరీతో సహా మొత్తం సేవ కోసం డెలివరీ భాగస్వామికి చెల్లించబడుతుంది. ఇటీవల, జొమాటో అనేక కొత్త ఫీచర్లను చురుకుగా పరిచయం చేస్తోంది. వీటిలో 'బ్రాండ్ ప్యాక్‌లు' ఉన్నాయి. ఇవి వారు తరచుగా ఆర్డర్ చేసే రెస్టారెంట్‌ల నుండి ఆహారంపై అదనపు తగ్గింపులను అందిస్తాయి.

## పొదుపు కోసం గుల్లక్ సేవింగ్ ఎకౌంట్

ఖాతాదారులతో పొదుపు చేయించడమే లక్ష్యంగా సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయతుల్లా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని 60వేల పైగా ఫినో బ్యాంక్ మర్చంట్ పాయింట్లలో కేవలం 15 నిమిషాల్లోనే ఈ సేవింగ్ ఖాతాను, డెబిట్ కార్డును పొందవచ్చన్నారు. ఇందులో ఖాతాదారులు వార్షిక ప్లాన్ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా కనీస ఖాతా బ్యాలెన్స్ మాఫీ కూడా ఉందన్నారు. ఈ ఖాతాలో ఏడాదికి 7.75 శాతం ఆకర్షణీయ వడ్డీ రేటు లభిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ నెల కొత్తగా 300-500 మర్చంట్ పాయింట్లను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఈ రీజియన్‌లో 6.3 లక్షల పైగా ఖాతాదారులున్నారన్నారు. నెలకు రూ. 250-300 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందన్నారు.

## కేంద్రం కీలక నిర్ణయం..! త్వరలో ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పే ఛాన్స్!

ఉద్యోగుల సంరక్షణ కోసం కేంద్రం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కింద ఉన్న ఉద్యోగుల గరిష్ఠ వేతన పరిమితిని పెంచాలని కేంద్రం భావిస్తోంది. త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈపీఎఫ్‌వో గరిష్ఠ వేతన పరిమితి రూ. 15వేలు ఉండగా.. దీన్ని రూ. 21వేలకు పెంచనున్నట్లు సమాచారం. అలాగే ఉద్యోగుల సంఖ్య పరిమితిని కూడా తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 20 అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు తప్పనిసరిగా ఈపీఎఫ్‌ఓలో చేరాల్సిఉండగా.. ఈ సంఖ్యను 10-15కు తగ్గించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈపీఎఫ్‌ఓ గరిష్ఠ వేతన పరిమితిని చివరిసారిగా 2014లో సవరించారు. అప్పట్లో రూ. 6,500గా ఉన్న మొత్తాన్ని రూ. 15వేలకు పెంచారు. మరోసారి వేతన పరిమితిని పెంచితే ఉద్యోగుల భవిష్యనిధి ఖాతాకు జమ అయ్యే మొత్తం కూడా పెరగనుంది. సాధారణంగా ఉద్యోగి వాటాగా వేతనంపై 12 శాతం, యజమాని వాటా 12 శాతం చెల్లిస్తారు. ఉద్యోగి వాటా పూర్తిగా ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. యజమాని వాటా నుంచి 8.33 శాతం పింఛను పథకంలో.. మిగతా మొత్తం ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. గరిష్ఠ వేతన పరిమితిని పెంచితే ఆ మేరకు ఉద్యోగి, యజమాని చెల్లించాల్సిన వాటా పెరుగుతుంది.

## మారుతీ కొత్త డిజైర్ రూ.6.79-10.14 లక్షలు

మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్‌ఐ) తన క్యాంపాక్ట్ సెడాన్ కారు అయిన డిజైర్‌లో, నాలుగో తరం మోడల్‌ను పెట్రోల్, సీఎన్‌జీ ఆప్షన్లతో సోమవారం ఆవిష్కరించింది. నాలుగు వేరియంట్లలో ఈ కారు లభ్యమవుతుందని కంపెనీ తెలిపింది. ఈ కారు ధరల శ్రేణి రూ. 6.79-10.14 లక్షలు (దిల్లీ ఎక్స్‌షోరూం). అన్ని వేరియంట్లు మాన్యువల్ గేర్‌బాక్స్‌తో లభ్యమవుతున్నాయి. రెండు వేరియంట్లలో ఏఎమ్‌టీ, సీఎన్‌జీ ఆప్షన్ ఉంది. 6 ఎయిర్‌బ్యాగ్‌లు, రేర్ డీఫాగర్, హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీసీ, త్రీ పాయింట్ సీట్ బెల్ట్స్, 9 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ తెర తదితర ఫీచర్లున్నాయి. సన్‌రూఫ్, రేర్ ఏసీ వెంట్స్, క్రూయిజ్ కంట్రోల్‌ను ఈ మోడల్‌లో తొలిసారిగా తీసుకొచ్చారు. మాన్యువల్ వేరియంట్‌లో 24.79 కి.మీ మైలేజీ, ఏఎమ్‌టీకి 25.71 కి.మీ. మైలేజీ వస్తుందని కంపెనీ తెలిపింది. కొత్త డిజైర్ అభివృద్ధి కోసం రూ. 1000 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు మారుతీ సుజుకీ ఇండియా ఎండీ, సీఈఓ హిసాషి టకూచి వివరించారు. గ్రామీణ మార్కెట్ పుంజుకోవడంతో, ప్రారంభ స్థాయి చిన్న కార్ల అమ్మకాల్లో




క్షీణతను నిలువరించగలిగినట్లు మారుతీ సుజుకీ తెలిపింది. ఎస్‌యూవీల అమ్మకాలు వేగంగా పెరుగుతున్నా, సెడాన్ విభాగంలో మార్కెట్ వాటా పెంచుకోవడంపై నమ్మకంగా ఉన్నట్లు కంపెనీ ఎండీ పేర్కొన్నారు. దేశీయ ప్రయాణికుల వాహన విభాగంలో కంపెనీకి 40% పైగా వాటా ఉండగా.. సెడాన్ విభాగంలో 50 శాతానికి పైగా వాటా ఉంది. ప్రారంభ స్థాయి సెడాన్ విభాగంలో ఏప్రిల్-సెప్టెంబరులో 61% వాటాను ఈ కంపెనీ సాధించింది. దేశీయంగా అన్ని కంపెనీల ప్రయాణికుల వాహనాల అమ్మకాల్లో సెడాన్ వాటా 8 శాతమే కావడం గమనార్హం. 2030-31 నాటికి ఆరు కొత్త విద్యుత్ వాహనాలను మార్కెట్లోకి ప్రవేశపెట్టాలన్న ప్రణాళికకు కట్టుబడి ఉన్నట్లు ఆయన అన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం



## ఢిల్లీలో 'వెరీపూర్' కేటగిరిలో కొనసాగుతున్న గాలి నాణ్యతలు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో వాయుకాలుష్యం తీవ్రంగా పెరిగిపోయింది. దీంతో 'వెరీ పూర్' కేటగిరీలోనే గాలినాణ్యతలు నమోదవుతున్నాయి. తాజాగా మంగళవారం ఉదయం 8 గంటలకు 355 వద్ద గాలి నాణ్యతలు (ఎయిర్ క్వాలిటీ) నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. వాయుకాలుష్యం పెరిగిపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుణ్ అనే ఢిల్లీవాసి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఢిల్లీలో 25 సంవత్సరాల నుంచి ఇక్కడే ఉంటున్నాను. గతంలో ఎప్పుడూ ఇక్కడ ఇంత కాలుష్యం లేదు. గత రెండు మూడు సంవత్సరాల నుంచే కాలుష్యం పెరిగిపోయింది. ప్రత్యేకంగా శీతాకాలంలో కాలుష్యం పెరుగుతోంది. ప్రభుత్వం కూడా కేవలం బాణాసంచా నిషేధంపైనే దృష్టి పెడుతుంది తప్ప కాలుష్యం పెరగడానికి గల మిగతా కారణాలపై దృష్టిసారించడం లేదు. దీంతో కాలుష్యం విపరీతంగా పెరుగుతోంది. పక్క రాష్ట్రాలు పంట వ్యర్థాలను దగ్ధం చేస్తున్నాయి. వాటిని నివారిస్తే కాలుష్యం తగ్గుతుంది. కాలుష్య నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో.. అశోక్ విహార్ 390, ద్వారకా సెక్టార్ 367, జహంగిరిపురి 417, లోధి రోడ్ 313, ముండ్కా 404, నజాఫ్‌గర్ 355, నరేలా 356, ఆనంద్ విహార్ 403, ప్రతాప్‌గంజ్ 371, పూసా 320, ఆర్‌కె పురం 365, రోహిని 415, వివేక్ విహార్ 385లుగా ఎక్యూఐ నమోదయ్యాయని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.

## కాలుష్యాన్ని ప్రోత్సహించడాన్ని మతం సమర్థించదు



న్యూఢిల్లీ : కాలుష్యాన్ని ప్రోత్సహించడాన్ని లేదా ప్రజల ఆరోగ్యంతో రాజీపడే కార్యకలాపాలకు ఏ మతం కూడా మద్దతు ఇవ్వదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం కాలుష్య రహిత వాతావరణంలో జీవించడం ఒక ప్రాథమిక హక్కు. ఏ మతం కూడా కాలుష్యాన్ని ప్రోత్సహించే లేదా ప్రజల ఆరోగ్యంతో రాజీపడే చర్యలను ప్రోత్సహించదని మేం భావిస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత భాగస్వామ పక్షాలతో చర్చించిన తరువాత ఈ నెల 25లోపు బాణసంచాపై శాశ్వత నిషేధంపై నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.దేశరాజధానిలో బాణసంచా నిషేధాన్ని సమగ్రంగా అమలు చేయడంలో విఫలమైన ఢిల్లీ పోలీసులు ముడిసరుకును మాత్రమే స్వాధీనం చేసుకోవడం ఒక కంటితుడుపు చర్యగా విమర్శించింది. బాణసంచా శాశ్వత నిషేధంపై భాగస్వామ్య పక్షాలన్నింటికీ తక్షణమే సమాచారం ఇవ్వాలని, బాణాసంచా తయారీ, విక్రయాల నిషేధం గురించి వివరణ ఇవ్వాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. బాణసంచా నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, నిషేధం అమలు కోసం తీసుకున్న చర్యలను పేర్కొంటూ వ్యక్తిగతంగా అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కూడా ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది.

## అయోధ్య రామమందిరానికి పన్నూ బెదిరింపులు..!

న్యూఢిల్లీ : ఖలిస్థానీ వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ మరోసారి రెచ్చిపోయాడు. హిందూ ఆలయాలే లక్ష్యంగా బెదిరింపులకు దిగాడు.అయోధ్య ఆలయంతో పాటు ఇతర దేవాలయాలపైనా దాడులు చేస్తామంటూ బెదిరింపులకు దిగాడు. ఇందుకు సంబంధించి నిషేధిత 'సిక్స్ ఫర్ జస్టిస్' సంస్థ ఓ వీడియోను విడుదల చేసినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. "నవంబరు 16, 17 తేదీల్లో ఆలయాలపైనా దాడులు జరుగుతాయి" అంటూ పన్నూ హెచ్చరించాడు. అంతేకాకుండా.. ఆలయాలపై ఖలిస్థానీ మద్దతుదారులు దాడులు చేసేటప్పుడు దూరంగా ఉండాలంటూ కెనడాలోని హిందువులను హెచ్చరించాడు.



ఇటీవల బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో రెచ్చిపోయిన ఖలిస్థానీ మద్దతుదారులు.. హిందూ భక్తులపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. బ్రాంప్టన్‌లోనే పన్నూ తాజా వీడియో రికార్డు చేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చర్యను భారత్ తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారని మండిపడింది. గతంలోనూ ఎయిరిండియా ప్రయాణికులను హెచ్చరిస్తూ పన్నూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. భారత్‌లోని సిక్కు ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ పన్నూ వీడియో విడుదల చేశాడు. తాజాగా మరోసారి బెదిరింపులు రావడం సంచలనంగా మారింది. దీంతో కెనడాలో ఉంటున్న భారతీయులు ఆందోళనకు గురవుతున్నట్లు కథనాలు పేర్కొన్నాయి.

## అణుశక్తితో నడిచే విమాన వాహక నౌక కోసం చైనా కసరత్తు!

బ్యాంకాక్: భారీ యుద్ధనౌక కోసం ప్రయోగాత్మకంగా ఒక అణు రియాక్టర్‌ను చైనా నిర్మించినట్లు ఉపగ్రహ చిత్రాలు, చైనా ప్రభుత్వ పత్రాలు వెల్లడిచేస్తున్నాయి. దీన్నిబట్టి అణుశక్తితో నడిచే విమానవాహకనౌక తయారీ కోసం ఆ దేశం ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. సంఖ్యాపరంగా చైనా నౌకాదళం ఇప్పటికే ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. పైగా తన సాగరశక్తిని వేగంగా ఆధునికీకరిస్తోంది. అణుశక్తితో నడిచే విమానవాహక నౌకలను సమకూర్చుకొని పూర్తిస్థాయి 'బ్లూ వాటర్' శక్తిగా ఎదిగేందుకు అడుగులు వేస్తోంది.'బ్లూ వాటర్' సామర్థ్య నౌకాదళాలు.. స్వదేశీ తీరానికి చాలా దూరంలో కార్యకలాపాలు సాగించగల సత్తాను కలిగి ఉంటాయి. ఈ సామర్థ్యంతో చైనా.. ప్రపంచ యవనికపై అమెరికాకు మరిన్ని సవాళ్లు రువ్వే అవకాశం ఉంది. అణుశక్తితో నడిచే విమానవాహకనౌకలు ప్రస్తుతం అమెరికా, ఫ్రాన్స్ వద్ద మాత్రమే ఉన్నాయి. సిచువాన్ ప్రావిన్స్‌లో ఉన్న లెషాన్ నగరానికి వెలుపల పర్వతాల మధ్య ఒక అణు రియాక్టర్‌ను చైనా నిర్మిస్తున్నట్లు అమెరికాలోని మిడిల్‌బరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అది ప్లుటోనియం లేదా ట్రిటియం ఉత్పత్తికి ఉద్దేశించిందై ఉండొచ్చని తొలుత అనుమానించారు. అయితే ఉపగ్రహ చిత్రాలు, అందుబాటులో ఉన్న పత్రాలను విశ్లేషించిన పరిశోధకులు.. ఆ రియాక్టర్‌ను భారీ యుద్ధనౌక కోసం నిర్మించిన ప్రొటోటైప్‌గా తేల్చారు. ఈ ప్రాజెక్టును 'లాంగ్‌వెయ్'గా పిలుస్తున్నారు. దీనిపై చైనా అధికారులు పెదవి విప్పడంలేదు.

## ఇరాన్‌లో అణుస్థావరాలపై దాడులు చేయాల్సిందే

ఇరాన్– ఇజ్రాయెల్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈక్రమంలో ఇటీవల ఇజ్రాయెల్ రక్షణ మంత్రిగా నియమితులైన కాట్జ్ కీలక ప్రకటన చేశారు.ఇరాన్‌లో చాలా అణు స్థావరాలు బయటపడ్డాయని.. తమ లక్ష్యాన్ని సాధించేందుకు ఇంకా అవకాశమున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'ఇరాన్‌లో గతంలో కంటే చాలా అణు స్థావరాలు బయటపడ్డాయి. ముఖ్యమైన లక్ష్యాన్ని సాధించడానికి మాకు అవకాశం ఉంది. ఇజ్రాయెల్ అస్థిత్వానికి కలిగే ముప్పును తొలగించడానికి, అడ్డుకోవడానికి ఇదే అవకాశం' అని కాట్జ్ రాసుకొచ్చారు. మరోవైపు, ఇజ్రాయెల్ భవిష్యత్తు, భద్రత కోసం ఇరాన్ అణ్వాయుధాలకు అడ్డుకట్ట వేయాలని విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌ల మధ్య చర్చల్లో ఈ అంశం తెరపైకి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2016లో అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ తన అణు కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు నిధులు సమకూర్చుకునేందుకు వీలు లేకుండా మధ్యప్రాచ్యం అంతటా తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతోపాటు టెహ్రాన్ చమురు పరిశ్రమలపై ఆంక్షలు విధించారు. ఈ ఏడాది అక్టోబరు 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారంగా ఇటీవల ఇరాన్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. అయితే, ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని టెహ్రాన్ హెచ్చరించింది. ఈనేపథ్యంలోనే ఇరాన్‌పై మరోసారి దాడికి ఐడీఎఫ్ సిద్ధమవుతుండడం గమనార్హం.



## ట్రంప్, పుతిన్ సంభాషణ ఉత్తదే !

మాస్కో : ఉక్రెయిన్ ఘర్షణలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ ఫోన్లో మాట్లాడుకున్నట్లు వచ్చిన వార్తలు నిరాధారమైనవని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్, పుతిన్‌కు ఫోన్ చేసి మాట్లాడారని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడంపై తన దార్శనికతను గురించి చర్చించారని ఆదివారం వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ఈ నేపథ్యంలో క్రెమ్లిన్ వివరణ వెలువడింది. 'కొన్ని గౌరవనీయమైన వార్తా సంస్థలు ప్రచురించిన సమాచార నాణ్యతకు ఇదొక స్పష్టమైన ఉదాహరణ.' అని పెస్కోవ్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. 'ఇందులో వాస్తవం కించిత్ కూడా లేదు. పూర్తిగా కల్పితం." అని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ విషయమై అమెరికా, రష్యా నేతలు మాట్లాడుకోవడానికి ముందుగానే కీవ్‌కు ఆ సమాచారం తెలియజేశారని, దానికి కీవ్ కూడా ఆమోదాన్ని తెలియజేసిందని వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొనడాన్ని ఉక్రెయిన్ ఇప్పటికే తిరస్కరించింది. తాను గనక రెండోసారి అధికారంలోకి వస్తే 24గంటల్లోగా ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారో లేదో చూడాలి.ఉక్రెయిన్ ఘర్షణలకు సంబంధించి రష్యా కొన్ని కీలకమైన అంశాలు లేవనెత్తింది. వాటిని పరిష్కరించకుండా ఏం చెప్పినా ఉపయోగం ఉండదని రష్యా అభిప్రాయపడుతోంది.

## ఇజ్రాయెల్ పై హిజ్బుల్లా మెరుపుదాడి

హిజ్బుల్లా : లెబనాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లా సోమవారం ఇజ్రాయెల్ పై మెరుపుదాడికి దిగింది. ఏకంగా ఒకేసారి 90 క్షిపణులను ప్రయోగించింది. అయితే ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ చాలా రాకెట్లను అడ్డగించింది. కొన్ని హైఫా బేను తాకినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. తాజా దాడిలో చిన్నారి సహా నలుగురు గాయపడినట్లుగా ఐడీఎఫ్ వెల్లడించింది. హైఫా బేలో చాలా కార్లు దగ్ధమయ్యాయి. ఇందుకు సంబంధించిన దఅశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. లెబనాన్‌లో పేజర్ల పేలుడికి వెనుక టెల్ అవీస్ హస్తముందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించిన తర్వాత ఈ మెరుపుదాడి జరగడం విశేషం. పేజర్ల దాడిలో 39 మంది చనిపోగా, వందిలాదిమంది గాయపడ్డారు. ఇక పేజర్ల దాడి తర్వాత హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా కూడా చనిపోయారు. ముందుగా 80 రాకెట్లు దూసుకొచ్చాయని, వాటిలో అధిక సంఖ్యలో రాకెట్లను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దీటుగా ఎదుర్కొందని ఇజ్రాయెల్ రక్షణ దళం వెల్లడించింది. వీటిలో కొన్ని మాత్రం నగరంలో పలుచోట్ల పడినట్లు తెలిపింది. రెండో దఫా 10 రాకెట్లు దూసుకురాగా, వాటన్నింటినీ అడ్డుకున్నట్లు పేర్కొంది. అయితే హైఫా నగరంపై ఈస్థాయి దాడి జరగడం ఇది రెండోసారి. అక్టోబర్ 8న కూడా రెండు దఫాల్లో దాడులు జరగ్గా, దాదాపు 100 రాకెట్లను హిజ్బుల్లా ప్రయోగించింది.

## జపాన్ ప్రధానిగా మళ్లీ ఇషిబా

టోక్యో : జపాన్ ప్రధాన మంత్రి షిగెరు ఇషిబా తిరిగి లాంఛనంగా ఎన్నికయ్యారు. పార్లమెంటు చరిత్రలో అరుదైన రీతిలో రనాఫ్ రౌండ్‌లో ఆయన ఎన్నికయ్యారు. దీంతో ఆయన నేతృత్వంలో మైనార్టీ సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ప్రతిపక్ష కూటమి నుంచి ఆయనకు ఈ సారి గట్టి ప్రతిఘటన ఎదురవుతుంది. కొత్త ప్రధాని ఎన్నిక దగ్గర నుంచే ప్రతిఘటన మొదలైంది. ప్రధాన మంత్రి పదవి కోసం పలువురు అభ్యర్థులు బరిలోకి దిగారు. మొత్తం 465 స్థానాలు ఉన్న పార్లమెంటులో సాధారణ మెజార్టీకి అవసరమైన 233 ఓట్లు ఎవరికీ లభించలేదు.

దీంతో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల మధ్య రనాఫ్ ఎన్నిక నిర్వహించగా, ఇషిబాకు 221 ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి, ప్రధాన ప్రతిపక్షమైన జపాన్ కానిస్టిట్యూషనల్



డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు యోషి హికో నోడాకు 160 ఓట్లు లభించాయి. 84 ఓట్లు చెల్లనివిగా పరిగణించడంతో ఇషిబాను విజేతగా ప్రకటించారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా ఇషిబా సంకీర్ణ ప్రభుత్వం గత నెల 27న జరిగిన ఎన్నికల్లో పరాజయం పాలైంది. ఇషిబా నేతృత్వంలోని పాలక లిబరల్ డెమొక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి), జూనియర్ భాగస్వామి కొమెటో మెజారిటీని కోల్పోయాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో ఎల్‌డిపి వైఫల్యంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం ఈ ఫలితాల్లో ప్రతిబింబించింది. జపాన్ రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు ముగిసిన 30రోజుల్లోగా కొత్త నేతను ఎన్నుకోవాల్సి వుంది. అందుకోసం ప్రత్యేక పార్లమెంటరీ సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు.. గత కేబినెట్ సభ్యుల్లో చాలామందిని తిరిగి నియమించే అవకాశాలు వున్నాయి. ఎన్నికల్లో ఓడినా ఇషిబా గద్దె దిగడానికి తిరస్కరించారు.

## శ్రీలంక పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

కొలంబో : ఈ నెల 14న శ్రీలంక పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల కమిషనర్ జనరల్ సమన్ శ్రీ రత్ననాయకె తెలిపారు. దేశ 17వ పార్లమెంట్‌కు జరుగుతున్న ఈ ఎన్నికల బరిలో 8,800మందికి పైగా అభ్యర్థులు వున్నారు. దేశవ్యాప్తంగా 13,141 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 1,71,40,354మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 75వేల మందికి పైగా పోలీసు అధికారులు బందోబస్తు విధుల్లో వున్నారు. నేషనల్ పీపుల్స్ పవర్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవి. అధ్యక్షుడు దిసనాయకె నేతృత్వంలో దేశ రాజకీయ భవిష్యత్‌ను నిర్దేశించి ఎన్నికలుగా భావిస్తున్నారు. 225మంది సభ్యులు గల పార్లమెంట్‌లో మెజారిటీకి 113 సీట్లు అవసరం. 196మందిని ఎలక్టోరల్ జిల్లాలో దామాషా ప్రాతినిధ్యం ద్వారా ఎన్నుకోగా, జాతీయ జాబితా ద్వారా 29మందిని నియమిస్తారు. కొలంబో జిల్లాలో అత్యధికంగా 996మంది అభ్యర్థులు బరిలో వుండగా, పొలన్నరువా జిల్లాలో అత్యల్పంగా 120మంది అభ్యర్థులు వున్నారని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి.

## ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలు అవసరం

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు అవసరమని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ అభిప్రాయం వ్యక్తంచేశారు. న్యూయార్క్‌లో నిర్వహించిన జనరల్ అసెంబ్లీ ప్లీనరీలో భద్రతా మండలిలో సమాన ప్రాతినిధ్యం గురించి ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాన్ని గుర్తుచేశారు. దశాబ్దాలుగా చర్చలు జరుగుతున్నా 1962 నుంచి భద్రతా మండలిలో ఎలాంటి ముఖ్యమైన మార్పులు చోటు చేసుకోలేదని వ్యాఖ్యానించారు. యూఎన్ శాశ్వత, నాన్–పర్మనెంట్ కేటగిరీల విస్తరణతో సహా భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలన్నారు. ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవానికి ఇది భారత్ తీసుకువచ్చే తీర్మానమని తెలిపారు. అదే విధంగా భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని కోరారు.ఐరాసలో కొన్ని దేశాలు ఏకాభిప్రాయం కోసం పట్టుబట్టడం, గ్లోబల్ సౌత్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వంటి కారణాల వల్ల పురోగతి సాధ్యం కావట్లేదని హరీశ్ పేర్కొన్నారు. "ఐక్యరాజ్య సమితి ఏర్పాటుచేసిన 1945 సంవత్సరం నాటి పరిస్థితులు, ఇప్పటి ప్రపంచ పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. భవిష్యత్ అవసరాల కోసం తప్పనిసరిగా సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉంది. దీనికి మెజారిటీ సభ్యులు మద్దతిస్తారని భావిస్తున్నా" అని ఆయన అన్నారు. ఐరాస భద్రతామండలి సంస్కరణలపై కచ్చితమైన ఫలితాన్ని నిర్ధరించడానికి యూఎన్ సభ్య దేశాలు నిర్మాణాత్మకంగా పనిచేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఐక్యరాజ్యసమితి చట్టబద్ధత, విశ్వసనీయతకు సంస్కరణలు అవసరమని భారత్ విశ్వసిస్తోందని ఆయన పేర్కొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## మెదడు ఆరోగ్యానికి వీటిని తినండి?



మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా ఆకుకూరలను తీసుకోవడం చాలా అవసరం. తాజా పుదీనా వాసన మెదడు పనితీరు పెరగడానికి ఇంకా అలాగే చురుకుగా ఉండడానికి చాలా బాగా సహాయపడుతుంది.ఇంకా అదే విధంగా టమాటాల్లో ఉండే లైకోపిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ మెదడు పని తీరును దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ ను చంపే శక్తిని కలిగి ఉంటుంది. కాబట్టి టమాటాలను కూడా రోజు వారి ఆహారంలో తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే అరటి పండ్లలో మెదడు పెరుగుదలకు అవసరమయ్యే మాంగనీస్ అనేది పుష్కలంగా ఉండడం వల్ల ఆ పండ్లను తింటూ ఉండాలి. ఉదయం అల్పాహారం తప్పకుండా తీసుకోవాలి. అల్పాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు రోజు వారి పనులు కూడా చాలా చురుకుగా చేసుకోవచ్చు. ఇంకా అలాగే చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా చాలా ఎక్కువగా ఉంటాయి.మెదడును చురుకుగా ఉంచడంలో ఈ చేపలు ఎంతగానో ఉపయోగపడతాయి.మీ మెదడు చురుగ్గా ఉండి జ్ఞాపక శక్తి పెరగాలంటే వాల్ నట్స్ ను తీసుకోవాలి. ఎందుకంటే వీటిని తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తిని మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. ఇంకా అలాగే అవిసె గింజలు చూడడానికి చాలా చిన్నగా ఉంటాయి. కానీ ఇవి మెదడు ఆరోగ్యాన్ని ఇంకా మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. వీటిని పెరుగు లేదా ఇతర ఆహార పదార్థాలతో కూడా కలిపి తీసుకోవచ్చు. ధాన్యంతో తయారు చేసిన ఆహారాలు, చిరు ధాన్యాలు ఇంకా క్వినోవా వంటివి మెదడుకు చాలా అద్భుతమైన ఆహారాలుగా పని చేస్తాయి.ఇంకా అదేవిధంగా ఓట్స్ లో కార్బోహైడ్రేట్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. మెదడుకు కావల్సిన శక్తిని అందించడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయి. ఒక కప్పు ఓట్స్ ను ఇంకా అలాగే పండ్లు కలిపి తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు ఏకాగ్రత కూడా బాగా పెరుగుతుంది. శరీరం మొత్తం విస్తరించి ఉన్న రక్తనాళాలకు ఇంకా అలాగే మెదడుకు అవసరమయ్యే మెగ్నీషియం ఆకకూరల్లో చాలా ఉంటుంది.

## ప్రాణాలు తీస్తున్న కాలేయ క్యాన్సర్..



వ్యాయామం చేయకపోవడం వల్ల వచ్చే ఫ్యాటీ లివర్ కండిషన్ కాలేయ క్యాన్సర్‌కు దారిస్తుంది.. ఆల్కహాల్ తీసుకునే సమయంలో సిగరెట్ తాగడం చాలా ప్రమాదకరం. ఈ అలవాటు కాలేయ క్యాన్సర్‌కు ప్రధాన కారణం. స్థూలకాయం, అనువంశికంగా వచ్చే పొట్ట వంటి ఒబేసిటీ కాలేయ క్యాన్సర్‌కు ఒక కారణం. టైప్-2 డయాబెటిస్ ఉన్నవారిలో హెచ్‌సీసీ తరహా క్యాన్సర్‌కు అవకాశం ఎక్కువ. కాలేయ క్యాన్సర్‌ను ముందే కనుగొంటే మరణాన్ని తప్పించుకోడానికి ఉండే అవకాశాలు 80 శాతం కంటే ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, కాలేయ క్యాన్సర్ విషయంలో తొలిదశలో చాలా మందిలో లక్షణాలు అంత తీవ్రంగా కనిపించవు.

కడుపులో నొప్పి, బరువు తగ్గడం, కామెర్లు, పొట్టలో నీరు చేరడం, వాంతులు, వికారం, ఆకలి లేకపోవడం వంటి సమస్యలు క్యాన్సర్ దశలో కనిపిస్తాయి. వివిధ రకాల పరీక్షల ద్వారా లివర్ క్యాన్సర్ దశను ముందుగానే తెలుసుకోవచ్చు. కాలేయ క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం కష్టం. సెకండ్ స్టేజ్‌లోనే కాలేయ క్యాన్సర్ లక్షణాలు బయటపడుతుంటాయి. అప్పుడు కూడా ఈ లక్షణాలు సాధారణ క్యాన్సర్ లక్షణాలను పోలి ఉంటాయి. ఇప్పటికే కాలేయ వ్యాధి ఉన్నవారిలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. కాబట్టి, అలాంటి సందర్భాలలో జాగ్రత్తగా ఉండాలి. కాలేయ క్యాన్సర్ లక్షణాలు సెకండ్ స్టేజ్‌లో ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గడం, అనారోగ్యం,అలసట, ఉబ్బరంగా ఉంటుంది. కొన్నిసార్లు అధిక, మరియు ఫ్లూ వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ఫ్లూ లక్షణాలు పదే పదే వేధిస్తున్నట్టయితే, శరీరమంతా బాధాకరంగా ఉంటే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్ష చేయించుకోవాలి. మీరు కడుపులో ఏదైన కణితి మాదిరిగా ఉంటే..ఈ తీవ్రమైన లక్షణాల పట్ల శ్రద్ధ వహించండి. ఈ లక్షణాలను కలిగి ఉంటే మీకు క్యాన్సర్ ఉందని కాదు,

కానీ అవగాహన కలిగి ఉండటం వలన వ్యాధి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. మీకు గతంలో సిర్రోసిస్ లేదా హెపటైటిస్ సి ఇన్ఫెక్షన్ ఉంటే ఈ వ్యాధులలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. లేదా మీరు ఎక్కువగా మద్యం సేవించే వారైతే, మీకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది..



## అవిసెలతో ఫుడ్ పాయిజన్ అవుతుందా!

అవిసె గింజలను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల జీర్ణసంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.వీటి వల్ల కొందరిలో అలర్జీలు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంది. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల పొత్తి కడుపులో నొప్పి ఇంకా అలాగే శ్వాస సంబంధిత సమస్యలు అలాగే వికారం వంటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి వీటిని వైద్యుల సూచనల మేరకు తగిన మోతాదులో తీసుకోవాలి. ఈ గింజలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం ఇంకా అలాగే ఎక్కువగా మల విసర్జనకు వెళ్లాల్సి రావడం, అలాగే అజీర్తి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఉడికించని ఇంకా అలాగే వేయించని అవిసెగింజలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.ఎందుకంటే ఇవి ఫుడ్ పాయిజన్ కు కారణం అవుతాయి. అవిసె గింజలను ఎక్కువగా తీసుకుంటేగర్భిణీ స్త్రీలు ఇంకా అలాగే పాలిచ్చే తల్లులకు కూడా ఇవి చాలా ఇబ్బందులను తెచ్చి పెడతాయి. ఇవి ఈస్ట్రోజను హార్మోన్ ల పని చేస్తాయి కాబట్టి ఇవి గర్భం మీద ప్రభావం చూపుతాయి.అందుకే వీటిని ఎక్కువగా తీసుకుంటే ఖచ్చితంగా సమస్యలు తప్పవని నిపుణులు చెబుతున్నారు.

కొన్నిసార్లు ఇవి పలు రకాల క్యాన్సర్ లకు కూడా ఈ గింజలు దారి తీస్తాయని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు. తగినంత ద్రవ పదార్థం లేకుండా అవిసె గింజలను తీసుకోవడం వల్ల ఖచ్చితంగా ప్రేగు సమస్యలు తలెత్తుతాయి. వీటి వల్ల కొందరిలో అలర్జీలు వచ్చే అవకాశం కూడా చాలా ఎక్కువగా ఉంది.కాబట్టి ఎక్కువగా వీటిని తీసుకోకండి. కేవలం మితంగా మాత్రమే ఈ అవిసె గింజలని తీసుకోండి.ఒకవేళ తీసుకున్న వైద్యుల సలహా మేరకు ఈ గింజలు

## పొట్ట చుట్టూ కొవ్వుతో బాధపడుతున్నారా..!



ఇప్పుడున్న కాలంలో శారీరక శ్రమ తక్కువ మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అందువల్ల చాలామంది.. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.మరీ వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని పని చేయాల్సి వస్తోంది.దీని వల్ల ముఖ్యంగా బరువు పెరగడం, నడుము చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యలతో బాగా ఇబ్బంది పడుతున్నారు.అలాంటి వారికి బొప్పాయి చాలా బాగా ఉపయోగపడుతుంది. అంతేకాక బొప్పాయి రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇది మీ పొట్టను శుభ్రంగా చేయడమే కాకుండా..శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది . ఇందులో ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది.దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మనం తీసుకునే ఆహారం తొందరగా జీర్ణమవుతుంది.మరియు బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి కూడా అధికంగా లభిస్తాయి. ఇది అధిక బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. పొట్ట చుట్టూ పేరుకు పోయిన కొవ్వు, అధిక బరువు తగ్గించడానిక బొప్పాయి పండును ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం..బొప్పాయి

- పెరుగు: పొట్ట చుట్టూ కొవ్వు తో బాధపడేవారు ఉదయాన్నే టిఫిన్ బదులుగా పెరుగులో కట్ చేసిన బొప్పాయిని వేసుకొని తినాలి.కావాలంటే ఇందులో మరికొన్ని పండ్లను కూడా చేర్చుకోవచ్చు.ఇందులో వాడే పదార్థాలలో డైయేటరీ ఫైబర్స్ అధికంగా ఉండటం వల్ల పొట్ట చుట్టూ కొవ్వును వెన్నలా కరిగిస్తుంది.ఇందులో నానబెట్టిన డ్రై ఫ్రూట్స్ కూడా తీసుకోవచ్చు. ఇది తింటే చాలా సేపు కడుపు నిండుగా ఉంటుంది.తినాలానే కోరికను తగ్గిస్తుంది. పాలు - బొప్పాయి: ఉదయాన్ని ఎక్కువగా టిఫిన్ తినాలనిపిస్తే బొప్పాయి తినొచ్చు. ఒక గ్లాసు క్రీమ్ పాలతో బొప్పాయి కలిపి తీసుకోవాలి. దీనితో మీకు ప్రొటీన్లు పుష్కళంగా అంది, కడుపు నిండిన భావన కలిగి చాలా సేపు తినాలానే కోరికను పుట్టించదు. ఇంకా ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీంతో నడుము సన్నగా అవ్వడమే కాకుండా బరువు తగ్గొచ్చు.

## డయాబెటిస్ బాధితులు ఈ పప్పులు ఓ వరం..



పప్పులో అధిక పరిమాణంలో ప్రొటీన్ ఉంటుంది. ప్రోటీన్ కోసం పప్పులు తినమని వైద్యులు తరచుగా రోగులకు సలహా ఇస్తుంటారు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా పప్పులు తినాలి కదా..మరి మధుమేహ వ్యాధిగ్రస్తులు పప్పులు తినాలా వద్దా అనేది నిపుణుల ఏమంటున్నారు..? అవి తినాలంటే, ఏ పప్పు వారికి మేలు చేస్తుంది..? ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం ద్వారా మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితులు ఉన్నవారికి . కానీ అవి ఎలా సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేసుకునేందుకు వైద్యుల సలహా ఇచ్చే నిర్దిష్ట పప్పులు ఏమైనా ఉన్నాయా? మధుమేహ వ్యాధిగ్రస్తులకు కొన్ని పప్పులు ఎలా మంచివి..? 2030 నాటికి మధుమేహంతో జీవిస్తున్న వారి సంఖ్య 643 మిలియన్లకు చేరుతుంది. 2045 నాటికి 783 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ యొక్క ఏడీఎఫ్ డయాబెటిస్ అట్లాస్ టెన్త్ ఎడిషన్ 2021లో ప్రకారం, ఈ పెరుగుదల వెనుక ఉన్న ముఖ్య అంశాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. స్థూలకాయంతో పాటు సమతుల ఆహారం తీసుకోకపోవడం మధుమేహానికి ప్రధాన కారణమని వైద్య నిపుణులు అంటున్నారు. జనాభాలో ఎక్కువ భాగం శాఖాహారం తినేవారని వైద్య నిపుణులు అంటున్నారు. ప్రపంచ మధుమేహ రాజధానిగా భారత్ మారుతోందని తాజా లెక్కలు చెబుతున్నాయి. డయాబెటిస్ డైట్ ప్లాన్‌లో పప్పు ధాన్యాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అయితే వీటికి ప్రోటీన్ మూలంగా ఉండటమే ముఖ్య కారణం. అధిక ఫైబర్, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా కాయధాన్యాలు నెమ్మదిగా జీర్ణమవుతాయని పరిశోధనలో తేలింది.

శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్లస్ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. కాయధాన్యాలు ఫైటోకెమికల్స్ (సపోనిన్లు , టానిన్లు) కూడా కలిగి ఉంటాయి. పప్పు తినడం వల్ల రక్తపోటు మెరుగుపడుతుందని పరిశోధనలు కూడా చెబుతున్నాయి.మధుమేహం ఉన్నట్లయితే పప్పు దినుసులను తెలివిగా ఎంచుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. నువ్వులు తినడం చాలా మంచిదని అంటారు. ఇది కొలెస్ట్రాల్ పెరగడాన్ని నియంత్రిస్తుంది. అంతేకాదు బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అదే సమయంలో, మీరు మినుములను కూడా తినవచ్చు. ఇది మీకు శక్తిని ఇస్తుంది. ఇది కాకుండా, మీరు పెసర పప్పు కూడా తినవచ్చు. ఇందులో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. అయితే ఈ విషయంలో మీరు మీ వైద్యుడని ఓసారి సంప్రదించడం కూడా అవసరం. ఎందుకంటే మీ రక్తంలో చెక్కర స్థాయి ఎలా ఉందో మీ వైద్యుడు మాత్రమే చెప్పగలరు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి మీకు తగిన పప్పులను ఎంచుకోవడంలో మీ వైద్యుడు మాత్రమే సూచించగలడు. పప్పులు చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండవచ్చు.. అయితే అలా అని మీరు పప్పులను ఎక్కువగా తినవచ్చని దీని అర్థం కాదు. పప్పు దినుసులను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, పేగు సంబంధిత సమస్యలు తలెత్తుతాయని మాత్రమే గుర్తుంచుకోవాలి.

## మధుమేహానికి అద్భుత డ్రింక్..!

జీలకర్ర నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. జీర్ణ సమస్యలతో పాటు ఇది చర్మానికి, మధుమేహానికి కూడా ఉపయోగపడుతుంది. జీలకర్ర నీరు రుచిలో కూడా అద్భుతంగా ఉంటుంది.ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రోజూ ఉదయాన్నే జీలకర్ర నీరు తాగితే కడుపు సంబంధిత వ్యాధులు దరిచేరవు. మీ రోగనిరోధక శక్తి బలపడుతుంది. కొలెస్ట్రాల్ సమస్య కూడా దూరమవుతుంది. ఇందుకోసం ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి. జీలకర్ర నీరు కూడా ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మీకు గ్యాస్ సమస్య, జీర్ణ సమస్యలు ఉంటే.. అప్పుడు జీలకర్ర నీరు ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇది ఇంటి నివారణగా కూడా ఉపయోగించబడుతుంది. జీర్ణ సమస్యలకు జీలకర్ర నీరు దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఎందుకంటే జీలకర్రలో గ్యాస్ట్రిక్ వ్యతిరేక రసాయనాలు ఉంటాయి. ఇది అపానవాయువు, త్రేనుపు, మలబద్ధకం, గ్యాస్ సమస్యను తొలగిస్తుంది. జీలకర్ర నీటిని తాగడం వల్ల కడుపు క్లియర్ అవుతుంది. పేగులకు మంచిదని భావిస్తారు. కాబట్టి, ఇంట్లో ఎవరికైనా జీర్ణ సమస్యలు ఉంటే, ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తాగండి. జీలకర్ర నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారు. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది.. కొవ్వును కాల్చేస్తుంది. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల అధిక పొట్ట కొవ్వు తగ్గుతుంది. జీర వాటర్ అలవాటు..షుగర్ లెవెల్స్‌ని మెయింటెయిన్ చేస్తుంది. కాబట్టి డయాబెటిక్ పేషెంట్లు కూడా జీలకర్ర నీరు అలవాటు చేసుకోవచ్చు. అంతేకాకుండా, దాని యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాల కారణంగా, జీలకర్ర శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. నానబెట్టిన జీలకర్రను రాత్రంతా తినవచ్చు. ఇందులో కూడా నష్టమేమీ లేదు. ఉదయం పూట ప్రతిరోజూ జీలకర్ర నీళ్లను క్రమం తప్పకుండా తీసుకోవాలి. దీని వల్ల జీర్ణక్రియ బాగుంటుంది. బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. జీలకర్ర నీటిని ప్రతి రోజూ తీసుకోవడం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలున్నాయి. జీర్ణక్రియకు దోహదపడతాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. భాడీ మెటాబాలిజంను పెంచుతాయి. బాడీని డిటాక్సిఫై చేస్తాయి, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి..రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

## నల్ల జీలకర్ర ఆరోగ్య ప్రయోజాలు..

దేశంలో జీలకర్రను ఉపయోగించని వంటగది లేదంటే అతిశయోక్తి లేదు. జీలకర్ర ఆహార రుచిని పెంచుతుంది. అంతేకాదు.. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. చలికాలంలో మనుషుల్లో రోగనిరోధక శక్తి సాధారణంగా తగ్గిపోతుంది.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జీలకర్ర శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది.దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఉదర సంబంధిత సమస్యలు నయమవుతాయి. దీంతో పాటు, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జీలకర్రలో నల్ల జీలకర్ర చాలా మంచి ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఇది సాధారణ జీలకర్ర కంటే ఎక్కువ ప్రయోజనకరమైనదని రుజువైంది.

నల్ల జీలకర్ర గుండెకు చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. గుండె సమస్యలతో బాధపడేవారు దీని నూనెను వేడి నీళ్లలో లేదా టీలో కలుపుకుని తాగడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.నల్ల జీలకర్ర బరువు తగ్గడానికి కూడా ఉపయోగిస్తారు. దీని నూనెలో తేనె, వేడి నీళ్లలో కలిపి తాగడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. దీంతో ఊబకాయం సమస్యను దూరం చేసుకోవచ్చు.చర్మం, మొటిమల సమస్యలు ఉంటే.. నల్ల జీలకర్ర రసాన్ని నిమ్మరసంలో కలిపి రాసుకుంటే చర్మం మృదువుగా మారుతుంది. మొటిమలు కూడా తగ్గిపోతాయి. సరికాని జీవనశైలి, క్రమరహిత ఆహారపు అలవాట్ల కారణంగా.. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు కడుపునొప్పి, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. నల్ల జీలకర్ర నీరు ఈ సమస్యలను తొలగిస్తుంది. దీని వినియోగం జీవక్రియను బలపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.జీర్ణక్రియలో సమస్య ఏర్పడినప్పుడు.. శరీరంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోతుంది. దాని కారణంగా, శరీర బరువు వేగంగా పెరగడం ప్రారంభమవుతుంది. నల్ల జీలకర్ర కొవ్వును కరిగించి, ప్రేగు కదలికల ద్వారా బయటకు పంపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.నల్ల జీలకర్ర నీరు శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి పనిచేస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కాలానుగుణ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒక వ్యక్తికి జలుబు, ఇతర ఏవైనా సమస్యలుంటే నల్ల జీలకర్ర తీసుకోవడం ద్వారా ఉపశమనం లభిస్తుంది. కోరింత దగ్గు, బ్రోన్కైటిస్, అలెర్జీ వంటి శ్వాసకోశ వ్యాధులకు వ్యతిరేకంగా ఇది చాలా అద్భుతంగా పని చేస్తుంది.

# సినిమా

## అలియా భట్‌తో 'కల్కి' దర్శకుడి పాన్ ఇండియా ప్రాజెక్ట్!



యువ దర్శకుడు నాగ్ అశ్విన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దిగ్గజ దర్శకుడు శేఖర్ కమ్ముల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించి తొలి సినిమా ఎవడే సుబ్రమణ్యం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. నాని హీరోగా వచ్చిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రం అనంతరం కీర్తి సురేష్‌తో ఏకంగా మహానటి అంటూ సూపర్ హిట్ అందుకున్నాడు నాగ్. తర్వాత ప్రభాస్‌తో ఏకంగా కల్కి సినిమా తీసి బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా రూ.1200 కోట్ల వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రస్తుతం బిజీగా ఉండడం. కల్కి 2 పనులు ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో వేరే ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో పడ్డాడు నాగ్ అశ్విన్. నాగ్ ప్రస్తుతం ఒక లేడి ఓరియెంటెడ్ పాన్ ఇండియా స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఫిమేల్ లీడ్ రోల్‌లో బాలీవుడ్ నుంచి అలియా భట్‌ని నాగ్ తీసుకుబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అలియా భట్ ఫిమేల్ లీడ్ రోల్‌లో చేసిన హైవే, గంగుబాయి కతియావాడి, డియర్ జిందగి, జిగ్రా, రాజీ చిత్రాలు హిట్ అవ్వడంతో అలియానే ఈ పాత్రకు సెట్ అవ్వుతుందని నాగ్ అశ్విన్ భావిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించబోతున్నట్లు టాక్.

## మరోసారి థియేటర్లలో ప్రభాస్ కల్కి 2898 ఏడీ




ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కల్కి 2898 ఏడీ సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. ఈ మూవీని వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ. 1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం త్వరలో జపాన్‌లో కూడా సందడి చేయబోఉతంది. తాజా సమాచారం ప్రకారం జనవరి 3 2025న జపాన్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కల్కి 2898 ఏడీ రికార్డ్ బ్రేకింగ్ సక్సెస్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి జపాన్‌లో ఈ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం కల్కి 2898 ఏడీ హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుండగా.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో లో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించగా.. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.

## మహేశ్, రాజమౌళి ప్రాజెక్ట్‌లో బ్రిటిష్ భామ



దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే సినిమా షూటింగ్ లోకేషన్స్ కోసం రాజమౌళి కెన్యా అంతా తిరిగి వచ్చాడు. అయితే తాజాగా మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఫిమేల్ లీడ్ రోల్‌లో హాలీవుడ్ హీరోయిన్ భారత సంతతికి చెందిన నవోమి స్కాట్‌ను తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై నవోమితో రాజమౌళి చర్చలు కూడా జరిపాడని వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై జక్కన్న నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు రాజమౌళి కొడుకు కార్తికేయ కూడా ఇప్పటికే నవోమి స్కాట్‌ను ఇన్‌స్టాలో ఫాలో అవుతుండడంతో ఈ రూమర్స్ నిజం అయ్యేలా కనిపిస్తున్నాయి, ఇక నవోమి స్కాట్ విషయానికి వస్తే.. ఇంగ్లాడులో పుట్టిన భారత సంతతికి చెందిన మహిళ. నవోమి అమ్మ ఉషా స్కాట్ గుజరాతీ నుంచి ఇంగ్లాండుకు వలస వెళ్లింది. సినిమాల విషయానికి వస్తే.. అల్లాద్దిన్, విజర్డ్స్, ఛార్లీస్ ఎంజెల్స్, స్మైల్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది నవోమి.


## 'పుష్ప 2' ట్రైలర్ డేట్ ఫిక్స్




ప్రపంచవ్యాప్తంగా పుష్ప గాడి రూల్ స్టార్ట్ అవ్వడానికి ఇంకా 24 రోజులు మాత్రమే అన్న విషయం తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని అటు బన్నీ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే రష్మిక మందన్నా కొత్త పోస్టర్‌తో పాటు, శ్రీలీల పోస్టర్‌ను పంచుకున్న మేకర్స్ తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను నవంబర్ 17(ఆదివారం)న సాయంత్రం 6.03 గంటలకు బిహార్ రాజధాని పాట్నాలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా పుష్ప నుంచి కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.

## భైరవంపై హైప్ పెంచేస్తున్న మంచు మనోజ్ ప్రీ లుక్

నారా రోహిత్ బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ భైరవం ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే బెల్లంకొండ శ్రీనివాస్ ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన మేకర్స్, ఇటీవలే నారా రోహిత్ పోస్టర్ కూడా షేర్ చేశారని తెలిసిందే. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో నారా రోహిత్ వరదగా కనిపించబోతున్నాడు. తాజాగా మంచు మనోజ్ ప్రీ లుక్ లాంచ్ చేశారు. రాకింగ్ స్టార్ మంచు మనోజు కడెం, రింగ్ వేసుకున్న చేతిలో చుట్ట పట్టుకోవడం చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తుంది. రేపు ఉదయం 11:07 గంటలకు మనోజు లుక్ విడుదల చేయనున్నట్టు తెలియజేశారు మేకర్స్. ఇంటెన్సివ్‌గా సాగే పాత్రలు, కోసం సిద్ధంగా ఉండండి.. బ్లాస్టింగ్ అప్‌డేట్స్‌తో త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ మేకర్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.



# వైసీసీ సభ్యులకు బాధ్యత లేదు..

-మొదటిపేజీ తరువాయి

కేటాయింపులపై ఎమ్మెల్యేలు స్టడీ చేయాలని సూచించారు. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉండాలని చెప్పారు. విజన్ 2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. పనిచేయాలనే ఆసక్తి ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు.

ప్రజలకు ఏం అవసరం.. మనం ఏం చేశామనేది చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో తమ ప్రతినిధి మాట్లాడుతున్నారని ప్రజలు గమనిస్తూనే ఉంటారని తెలిపారు. అలాంటప్పుడు బూతులు మాట్లాడితే ప్రజలు స్వాగతించరని చెప్పారు.

ఏపీ అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు ముగిసింది. ఈ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడుతూ.. రానురాను ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోందని.. ఇది మంచిది కాదని... నిరంతరం నేర్చుకోవాలి... తెలుసుకోవాలని సూచించారు. "ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నా. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఏ విధమైన నిధుల కేటాయింపులు ఉన్నాయో స్టడీ చేసుకుంటే ఎమ్మెల్యేలకు ఉపయోగపడుతుంది. పని చేయాలన్న ఆసక్తి మీలో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. సభలో ప్రతిపక్షం లేదు కదా మనకేముంది అని అనుకోవద్దు. వాళ్లకు బాధ్యత లేదు... కానీ మనకు ఉంది. మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం. ప్రజలకు ఏం అవసరమో... ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి అసెంబ్లీ ఒక వేదిక. అసెంబ్లీకి మేము పంపిన ప్రతినిధి మా కోసం ఏం మాట్లాడుతున్నారని ప్రజలు ఎప్పుడూ గమనిస్తారు" అని తెలిపారు.

అలాంటి చర్చలకు సభ వేదిక కావాలి

సమస్యలపై మాట్లాడకుండా బూతులు తిడితే ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో స్వాగతించరని.. గతంలో అదే



జరిగిందన్నారు. శాఖల్లో ఏం జరుగుతుందో ఎమ్మెల్యేలకు అవగాహన లేకపోతే నియోజకవర్గానికి ఏం అవసరమో తెలియదన్నారు. బడ్జెట్ సమావేశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చెప్పుకొచ్చారు. బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలని.... వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలన్నారు. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేస్తామన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు, నమ్మకం పెట్టుకున్నందున సమస్యలపై సభలో చర్చించాలని తెలిపారు. అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలన్నారు.

విజన్-2047పై అభిప్రాయం చెప్పండి..

వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుందన్నారు. టీడీపీ నుంచి 61 మంది, జనసేన నుంచి 15 మంది, బీజేపీ నుంచి నలుగురు, వైసీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారని తెలిపారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో వచ్చేవని.. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చిందన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్ళకు సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తామని.. ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయన్నారు. గతంలో కొందరు ఎమ్మెల్యేలను విదేశాలకు పంపి ఆయా దేశాలు సాధించే ఫాస్ట్ గ్రోత్ రేట్ గురించి స్టడీ చేయించామని గుర్తుచేశారు. మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయన్నారు. గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లమన్నారు. విజన్-2047పై అందరి అభిప్రాయాలు తెలియజేయలని తెలిపారు. మంచి చర్చ, సమస్యల పరిష్కారానికి శాసనసభ, శాసన మండలి ఇకపై వేదికగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

చెయ్యి ఎత్తితే అవకాశం.. అసెంబ్లీ రూల్స్‌పై స్పీకర్ క్లారిటీ

అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ఉద్దేశించి స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ... "నేను 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా, ఇంకా నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి. ఇప్పుడు మొదటి సారి ఎమ్మెల్యేలైన వారికి ఈ వర్క్ షాప్ ఎంతో ఉపయోగపడుతుంది. అసెంబ్లీ రూల్స్ ప్రతి ఒక్క ఎమ్మెల్యేకు తెలియాలి. సభలో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తెలుసుకోవాలి. రోజుకి పది ప్రశ్నలకే సమయం సరిపోతుంది. జీరో హవర్స్‌లో హ్యాండ్ రైజ్ చేస్తే వారికి నేను అవకాశం ఇస్తాను" అని వెల్లడించారు.

# 30 రోజుల్లోనే రిలయన్స్‌తో ఒప్పందం కుదరడం చారిత్రాత్మకం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఐదు నెలల్లోనే రిలయన్స్ ఎనర్జీ సంస్థ బయో ఇంధన ప్రాజెక్టులో రూ.65 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని అన్నారు.

తాను ముంబాయిలో రిలయన్స్ చైర్మన్ ముఖేశ్ అంబానీ, రిలయన్స్ ఎనర్జీ అధినేత అనంత్ అంబానీతో చర్చలు జరిపిన 30 రోజుల్లోనే ఒప్పందం కుదరడం చారిత్రాత్మక ఘట్టమని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు ఈ ఒప్పందం ఊతమిస్తుందని చెప్పారు. ఇప్పటివరకు యూపీలోని బారాబంకీ బయోఫ్యూయల్ ప్రాజెక్టు వేగవంతంగా అమలైందని, రాష్ట్రంలో రిలయన్స్ ఏర్పాటు చేయబోయే



ప్రాజెక్టు ఆ రికార్డును బద్దలు కొడుతుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 28న ప్రకాశం జిల్లా కనిగిరిలో తొలి బయో ఇంధన ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగుతుందని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల ఏర్పాటు పూర్తిచేస్తారని చెప్పారు. తొలిదశ ప్రాజెక్టు వచ్చే ఏడాది డిసెంబర్ 28 నాటికి (ఏడాదిలో) పూర్తిచేస్తామని రిలయన్స్ ఎనర్జీ ఏపీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. మంత్రి లోకేశ్ స్పందిస్తూ... రిలయన్స్ బయో ఇంధన ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రిలయన్స్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఏపీ ప్రజలతోపాటు పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న తమ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు అవుతున్నందుకు రిలయన్స్ అధినేతలు ముఖేశ్ అంబానీ, అనంత్ అంబానీలకు మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్‌ది సైతాన్ సైన్యం..

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్లాలి కదా అని ప్రశ్నించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని, మైకు ఇవ్వరని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ పార్టీకి గతంలో 151 సీట్లు ఇస్తే ప్రజలను అన్ని విధాలా మోసం చేశారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు.

**జగన్ మాట తప్పాడు..**

"మద్యపాన నిషేధం, పోలవరం, అమరావతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో జగన్ మాట తప్పాడు. అందుకే ప్రజలు 11 సీట్లే జగన్‌కు ఇచ్చారు. మీరు అసెంబ్లీకి వెళ్లి ఎమ్మెల్యేగా మాట్లాడాలి కదా. మేము అధికారంలోకి రాకుంటే అసెంబ్లీకి వెళ్లమని అప్పుడు చెప్పలేదే. మీకు ప్రజలు ఓట్లు వేసింది అసెంబ్లీకి వెళ్లమనే కదా. ప్రజల తరపున గెలిచిన వారు అసెంబ్లీకి వెళ్లాలి. ఇది సరైన విధానమా... మీరు సభను అవమానిస్తున్నారా. నిన్న బడ్జెట్ సమావేశానికి కూడా వెళ్లలేదు. ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపే బాధ్యత జగన్‌కు లేదా. అసెంబ్లీకి వెళ్లకుంటే మీరు రాజీనామా చేయాలి. మళ్లీ అసెంబ్లీకి వెళ్లమని చెప్పి ఎన్నికలకు వెళ్లండి. అప్పుడు ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు. వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ అసెంబ్లీకి వెళ్లాలని కాంగ్రెస్ పక్షాన లేఖ రాశాను" అని వైఎస్ షర్మిల గుర్తుచేశారు.

**సోషల్ మీడియా పోస్ట్‌లపై షర్మిల ఫైర్..**

"సోషల్ మీడియా పోస్ట్‌లపై షర్మిల స్పందించారు. నేను కూడా సోషల్ మీడియా బాధితురాలినే. నామీద, అమ్మ విజయమ్మ, సునీతల మీద నీచంగా పోస్ట్‌లు పెట్టించింది జగనే. ఆయన ప్రోద్బలంతో నాపై నీచంగా పోస్ట్‌లు పెట్టారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్ట్‌లు ఆగాలి. కొన్ని



సంవత్సరాలుగా సైతాన్ సైన్యాన్ని వైసీపీ ఏర్పాటు చేసుకుంది. ఇది సహించరాని విషయం.. నా క్యారెక్టర్‌పై విమర్శలు చేస్తారా. ధైర్యం ఉంటే నేరుగా వచ్చి మాట్లాడాలి.. నీచమైన పోస్ట్‌లు ఏంటి. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియా పరిధిలో పోస్ట్‌లు ఉండాలి. పరిధి దాటితే తప్పకుండా చర్యలు ఉండాలి. పోస్ట్‌లు పెట్టిన వారితోపాటు వెనుక ఉన్నవారిని పట్టుకోవాలి. జగన్, అవినాష్ ఎవరు ఉన్నా విచారించి శిక్షించాలి. పోలీసులు విచారణ చేసి అందరినీ అరెస్టు చేయాలి. పోలీసు వ్యవస్థను సొంతానికి వాడుకుంది జగనే. ఇప్పుడు పోలీసులను హెచ్చరించడం హాస్యాస్పదంగా ఉంది. మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ కలలు గంటున్నాడు. పోలీసులను బెదిరిస్తున్నారంటే వీరికి అహంకారం తగ్గలేదు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి అరెస్టు చేయాలి" అని షర్మిల పేర్కొన్నారు.

**ఇది ప్రజా వంచన బడ్జెట్...**

"ఏపీ ప్రభుత్వం నిన్న బడ్జెట్ ప్రవేశ పెట్టింది. చంద్రబాబు అపార అనుభవం, మేధస్సు గురించి గొప్పగా చెప్పారు. కానీ ఇది బడ్జెట్టా, మ్యానిఫెస్టోనా అనేది ప్రజలకు అర్థం కాలేదు. ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు, స్పష్టత లేదు. చంద్రబాబు గొప్పగా సూపర్ సిక్స్‌ను చెప్పుకున్నారు. వీటి అమలుకు లక్షా ఇరవై వేలకోట్ల రూపాయలు అవసరమని అంచనా వేశారు. కోటి మంది మహిళలకు మహిళా శక్తి కింద నెలకు రూ. 1500 అన్నారు. తల్లికి వందనం పేరుతో 80 లక్షల మంది బిడ్డలకు రూ.12 వేల కోట్లు ఖర్చు అయ్యే పథకం. దీనికి రూ.2400 కోట్ల రూపాయలే కేటాయించారు. మహిళలకు ఉచిత బస్సుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు. 30 లక్షల మందికి నెలకు రూ 400 కోట్లు ఖర్చు అయ్యే పథకం ఇది. 52లక్షల మంది రైతులకు రాష్ట్రం తరపున రూ, 8 వేల కోట్లకు గానూ రూ. 4 వేలకోట్లే కేటాయించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3000 నెలకు ఇస్తాం అన్నారు .. కేటాయించలేదు. ఏడాదికి 8 లక్షల ఇళ్లు అన్నారు.. కేవలం 4000 కోట్లే కేటాయించారు. ఉచిత గ్యాస్ సిలిండర్‌లకు రూ. 4వేల కోట్లు ఖర్చు అవుతుంటే రూ.900 కోట్లే కేటాయించారు. సున్నా వడ్డీకే రుణాలు అన్నారు.. అదీ అమలు చేయడం లేదు. ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే చంద్రబాబు వాగ్దానం చేశారా. వాటిని అమలు చేసి, ప్రజల కష్టం తీర్చే బాధ్యత లేదా. విద్యుత్ బిల్లులకు కూడా 40 శాతం పెంచి వసూల్ చేస్తున్నారు. ప్రధాని మోదీకి కొమ్ము కాస్తున్న చంద్రబాబు విద్యుత్ భారం రద్దు చేయించ లేకపోయారు. ఇది ప్రజల బడ్జెట్ కాదు... ఓట్ల కోసమే వాగ్దానాలు. ఇక వైసీపీ ప్రభుత్వానికి, మీకూ తేడా ఏమిటి. జగన్ అన్ని అప్పులు చేశారని, కట్టాలని చంద్రబాబుకు తెలియదా. ఇది ప్రజా వంచన బడ్జెట్‌గా పరిగణిస్తున్నాం" అని షర్మిల విమర్శలు చేశారు.

## 18న టీటీడీ పాలక మండలి సమావేశం

**తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన పాలక మండలి తొలి సమావేశం ఈనెల 18న జరగనుంది. ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరగబోయే ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. అందుకు సంబంధించి అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈనెల 18న ఉదయం 10.15 గంటలకు తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ బోర్డు సమావేశం కానుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన దాదాపు ఐదు నెలల తరువాత ఏర్పడిన టీటీడీ బోర్డు తొలి సమావేశం కావడంతో.. ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశం కోసం అధికారులు అజెండా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తొలిసారి జరగనున్న కొత్త బోర్డు సమావేశంలో ప్రధానంగా కొనుగోళ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి తీర్మానాలను ప్రకటించనున్నారు. తిరుమల, తిరుపతిలో భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంపై ఫోకస్ పెట్టనున్నారు. గత బోర్డు నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉందని తెలిసింది. టీటీడీ ఛైర్మన్ హోదాలో బీఆర్ నాయుడికి టీటీడీ అందించే సదుపాయాలను ఆయన తిరస్కరించారు. గతంలో ఛైర్మన్లకు భిన్నంగా బీఆర్ నాయుడు వ్యవహరించారు. టీటీడీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బీఆర్ నాయుడు టీటీడీ అందించే వాహనాలు, వసతి సదుపాయాలను సున్నితంగా పక్కనపెట్టారు. తిరుమలలో ఉన్నన్ని రోజులు సొంత వాహనాలను వినియోగించడంతో పాటు సహచరులు, బంధువులు ఉన్న వసతి గదుల అద్దెలు, భోజనం ఖర్చులను ఆయనే భరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుకోవడమే ప్రస్తుత టీటీడీ ధర్మకర్తల మండలి ప్రాధాన్యతని.. బీఆర్ నాయుడు ఇటీవలి అన్నారు. శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తాను చిన్నప్పటి నుండే ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వర స్వామిని కాలినడకన వచ్చి దర్శించుకునేవాడినని, ప్రస్తుతం తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సేవ చేసుకునే అరుదైన అవకాశాన్ని శ్రీవారు ప్రసాదించడం పూర్వజన్మ సుకృతమన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు నవంబరు 28 నుంచి డిసెంబరు 6 వరకు జరగనున్నాయి.

## సజ్జల భార్గవరెడ్డి అరెస్ట్‌కు రంగం సిద్ధం...

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి వాంగ్మూలం నేపథ్యంలో, ఏపీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డి, వైసీపీ సోషల్ మీడియాలో కీలక వ్యక్తి, జగన్ కు దగ్గరి బంధువు అర్జున్ రెడ్డిల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇటీవలే వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, సజ్జల భార్గవరెడ్డి విదేశాలకు వెళ్లకుండా అడ్డుకునేందుకు కడప పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నవంబరు 8వ తేదీన వర్రా రవీంద్రారెడ్డి, సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. వైఎస్సార్ జిల్లాకు చెందిన హరి అనే దళితుడి ఫిర్యాదు ఆధారంగా నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. సోషల్ మీడియా పోస్టులపై ప్రశ్నించినందుకు తనను కులం పేరుతో దూషించారని హరి తన ఫిర్యాదులో ఆరోపించాడు. గత ప్రభుత్వ హయాంలో చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడైన సజ్జల భార్గవరెడ్డి వైసీపీ సోషల్ మీడియాను నడిపిస్తున్నాడు. జగన్ వ్యతిరేక నేతలపై తప్పుడు పోస్టులు పెట్టడంలో భార్గవరెడ్డే కీలకమని వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టు ద్వారా వెల్లడైంది. భార్గవరెడ్డిపై ఇప్పటికే ఏపీలో పలు కేసులు ఉన్నాయి. ఇప్పుడు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో అతడి చుట్టూ ఉచ్చు మరింతగా బిగుస్తోంది. ఈ నేపథ్యంలోనే, అతడు తప్పించుకుని పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

## వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితలపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. వైసీపీ సోషల్ మీడియాలో సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డి, సుమా రెడ్డి కీలకమైన వ్యక్తులు అని వర్రా వెల్లడించాడు. మొదట్లో వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వివేక్ రెడ్డి సూచనలతో పోస్టులు పెట్టామని, ఆ తర్వాత సజ్జల భార్గవరెడ్డి బాధ్యతలు అందుకున్నాక మరింతగా విజృంభించామని చెప్పాడు. వైసీపీకి వ్యతిరేకంగా టీవీ చానళ్లలో మాట్లాడే వాళ్లని తాము టార్గెట్ చేశామని... నేతలు వారి కుటుంబ సభ్యులపై పోస్టులు పెట్టామని వివరించాడు. గతేడాది సెప్టెంబరులో పవన్ కల్యాణ్, వారి పిల్లలపై పోస్టులు పెట్టినట్టు వర్రా అంగీకరించాడు. అయితే, ఆ పోస్టులు తొలగించాలని వెంకటాద్రి అనే వ్యక్తి వచ్చాడని, రూ.2 లక్షలు ఇస్తే ఆ పోస్టులు తొలగిస్తానని అతడిని డిమాండ్ చేసినట్టు తెలిపాడు. 2020 నుంచి ఐప్యాక్ టీమ్ ద్వారా కంటెంట్ వచ్చేదని, తాము ఫేస్ బుక్ లో పోస్టు చేసేవాళ్లమని తెలిపాడు. జగనే కావాలి, జగనన్న రావాలి యాప్ లోనూ పోస్టు చేసేవాళ్లమని పేర్కొన్నాడు. జడ్జిలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాలని సజ్జల భార్గవరెడ్డి ఒత్తిడి తెచ్చాడని వర్రా పేర్కొన్నాడు. గత ఏడాది నుంచి నా ఫేస్ బుక్ ఐడీతో భార్గవరెడ్డి పోస్టులు పెడుతున్నాడు అని వర్రా వెల్లడించాడు. వైఎస్ షర్మిల, విజయమ్మ, సునీతలపై అభ్యంతరకర పోస్టులు పెట్టాలని అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి తమకు సూచించడంతో పాటు, కంటెంట్ కూడా ఇచ్చేవాడని తెలిపాడు. ఆ పోస్టులు ఏ విధంగా ఉండాలన్నది అవినాశ్ రెడ్డి, రాఘవరెడ్డి చర్చించుకునేవాళ్లని వెల్లడించాడు. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో అరెస్టయిన వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు కోర్టులో హాజరుపర్చగా... న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడం తెలిసిందే.

## దుష్ప్రచారం చేస్తే కేసులు పెడతాం..



-మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారంపై చర్చించినట్లు తెలిపారు. కామన్వెల్త్ కాన్ఫరెన్స్‌లో చాలా అంశాలపై మాట్లాడినట్లు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్ట్‌లపై మహిళా ప్రజాప్రతినిధులు మానసికంగా కుంగిపోతున్నారని అన్నారు. ఇలాంటి అంశాలపై వారిలో మానసిక స్థైర్యం కల్పించేలా సెమినార్‌లు నిర్వహిస్తామని వివరించారు. ఉద్దేశపూర్వకంగా చేసే దుష్ప్రచారంపై సైబర్ క్రైంలో కేసులు పెడతామని హెచ్చరించారు. సిడ్నీలో జరిగిన కామన్ వెల్త్ సమావేశంలో భారత్ ప్రతినిధిగా పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని అన్నారు. సిడ్నీలో జరిగిన కాన్ఫరెన్స్‌లో తనను మహిళా ఎంపీగా వారికి ఛైర్మన్‌గా ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తనను పంపారని తెలిపారు. అన్ని సమావేశాల్లో పాల్గొని అనేక అంశాలపై చర్చ చేసినట్లు చెప్పారు. ఏపీ స్పీకర్ హోదాలో అయ్యన్న పాత్రుడు కూడా ఈ సమావేశాలకు హాజరయ్యారని అన్నారు. తన మీద ఉంచిన బాధ్యతకు పూర్తి న్యాయం చేసేలా పని చేస్తానని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.


**వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం...**

మరోవైపు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్?లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో జనసేనాని

-మొదటిపేజీ తరువాయి

తలపడుతున్నాయి. అయితే మహావికాస్ అఘాడీని ఎదురించి ఎలాగైనా తమ అధికారాన్ని కాపాడుకోవాలని ఎన్డీయే కూటమి ప్రయత్నిస్తున్నది. ఈ నేపథ్యంలోనే ఏపీ ఎన్నికల్లో 100 పర్సెంట్ స్ట్రైక్ రేటుతో సంచలనం సృష్టించిన పవన్ కల్యాణ్‌ను బీజేపీ కూటమి తరఫున



ప్రచారానికి దించాలని ప్లాన్ చేసింది. ఇదే విషయమై పవన్ కల్యాణ్‌ను బీజేపీ అధిష్ఠానం సంప్రదిస్తే ఓకే కూడా చెప్పేశారు. దీని ప్రకారం నవంబర్ 16, 17వ తేదీల్లో పవన్ కల్యాణ్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభలో పాల్గొననున్నారు. ముఖ్యంగా మహారాష్ట్రలో తెలుగు ప్రజలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ పర్యటన ఉండనున్నట్లు తెలుస్తోంది. తెలుగు ప్రజల్లో పవన్ కల్యాణ్‌కు ఉన్న క్రేజ్‌ను వాడుకుని అక్కడ ఓట్లు రాబట్టుకునేందుకు ప్లాన్ చేసింది. ఇది కాకుండా ఇటీవల తిరుమల లడ్డూ వివాదం సమయంలో సనాతన ధర్మం పరిరక్షణ కోసం ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఇది కూడా తమకు ప్లస్ అవుతుందని బీజేపీ భావించింది. అందుకే పవన్ కల్యాణ్‌ను రంగంలోకి దించుతున్నది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.